# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:01 సంచిక:19 మంగళవారం నవంబర్ 26, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




**అర్ధరాత్రి అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి**

చంద్రబాబుకు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ

2



# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తో చాగంటి భేటీ

2

విద్యార్థుల నైతిక విలువల సలహాదారుగా చాగంటి నియామకం సచివాలయంలో ముఖ్యమంత్రితో భేటీ

విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంపొందించాలన్న చంద్రబాబు

మీ వంటి పెద్దల సలహాలు అవసరమని చాగంటి కోటేశ్వరరావును కోరిన లోకేశ్



-గూండాయిజం ద్వారా సభలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు

-మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి ఓటమిని ఉద్దేశించి మోదీ విమర్శలు

# ప్రజలు రిజెక్ట్ చేసేవారే పార్లమెంట్‌ను కంట్రోల్ చేసేందుకు ట్రై చేస్తున్నారు


## పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ:కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారని, గందరగోళాలకు పాల్పడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.

80-90సార్లు ప్రజలు తిరస్కరించిన వారు తమ రాజకీయ ప్రయోజనాల కోసం గూండాయిజాన్ని ఆశ్రయిస్తున్నారని వ్యాఖ్యానించారు. వారి వ్యూహాలు చివరకు విఫలమైనప్పటికీ, ప్రజలు వారి ప్రవర్తనను నిశితంగా గమనిస్తారని తెలిపారు.ఈ మేరకు శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని, ప్రతిపక్షాలపై పరోక్షంగా మండిపడ్డారు.

నిరంతరం ప్రజలు తిరస్కరించే వారు తమ సహచరుల మాటలను విస్మరిస్తారని, ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడూ అగౌరవపరుస్తారని విమర్శించారు. పార్లమెంట్‌లో ఫలప్రదమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు."ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం" అని మోదీ మీడియాకు తెలిపారు.

మిగతా 2లో



## కోస్తాంధ్రకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక..

## దూసుకొస్తున్న తుఫాను!

2

## తుపాను ఎఫెక్ట్ .. ప్రధాని మోది విశాఖ పర్యటన రద్దు

## సీఎం మార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు తీసుకెళతాం: పవన్ కల్యాణ్

2



## సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం

### రాష్ట్రంలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూర్య ఘర్' పథకం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి ఆఫీసు సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా మారాలని అన్నారు. సౌర విద్యుత్ విధానంలో... గృహ అవసరాలకు సరిపోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు విక్రయించవచ్చని, తద్వారా అదనంగా ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.

మిగతా 2లో



-ఎడిటర్ ల ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలి..

-మన సంక్షేమం కోసం ముందుకు నడుద్దాం..

-భవిష్యత్ కార్యాచరణ కు సిద్ధం కండి..

-మీ అన్ని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తా..

-అనేక కార్యక్రమాలు ఉండటం వల్ల రాలేక పోయా ..

-మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బోండా ఉమా...

-చిన్న పత్రికల సత్తా చాటుదాం..

-పత్రిక ల సత్తా ఏమిటో చుపిద్దాం..

-నిజమైన సమాచారాన్ని చేరవేసేది చిన్న పత్రికలు..

-ఘనంగా ఏడిటర్ ల ఆత్మీయ సమ్మేళనం..

-అలరించిన సంగీత విభావరి..

-అట్టహాసంగా హాజరైన ఆత్మీయ ఎడిటర్ లు

# ఆత్మీయత పెరిగితేనే అనేక లాభాలు..

దృశ్య మాలిక లోపలి పేజీలో

## చిన్న పత్రికలపై ఉన్న చిన్న చూపు దూరం కావాలి..

(ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ) అందరు ఎడిటర్ లు ఆత్మీయతతో అడుగులు వేస్తేనే ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందుతామని ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు కూర్మా ప్రసాద్ బాబు అన్నారు.ఆదివారం విజయవాడ గాంధీనగర్ వెలిగండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని దిన వార మాస పక్ష పత్రికల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రజాభూమి దినపత్రిక ఎడిటర్ అంకిరెడ్డి పల్లె రామమోహన్ రెడ్డి సభాధ్యక్షత బాధ్యత వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మెగావైద్య శిబిరాన్ని డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ శిబిరాన్ని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ బి ఆశయ్య హాజరై పత్రికా వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉంటే అన్ని ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. పత్రికలంటేనే ప్రజల సమస్యలు ఎత్తి చూపి అధికారులుకు చేరవేసేందుకు ఎంతో కృషి చేస్తారని కితాబిచ్చారు.ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఇంతమంది ని ఇలా ఒకే చోట చూడటం అనేది సాధారణ విషయం కాదన్నారు.ఇలాంటి కార్యక్రమంలో తనను కూడా భాగస్వామ్యం చేసి చక్కటి వాతావరణం లో ఆత్మీయులు మధ్య ఉండటం కూడా ఒక గొప్ప అనుభూతిని ఇచ్చిందని అన్నారు.

మిగతా 2లో

2 మంగళవారం నవంబర్ 26 2024

ప్రజాభూమి

## సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం

రాష్ట్రంలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి

పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలు గరిష్ఠ లబ్ధి పొందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో సోలార్ విలేజ్ అంశం కూడా సమీక్షకు వచ్చింది. 100 శాతం సోలార్ విద్యుత్ సరఫరాకు పైలట్ ప్రాజెక్టుగా సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంను ఎంపిక చేశారు.

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తో చాగంటి భేటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విద్యార్థుల నైతిక విలువల ప్రభుత్వ సలహాదారుగా కేబినెట్ హోదాతో నియమితులైన ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు ఇవాళ సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తో విడివిడిగా భేటీ అయ్యారు. తాజాగా సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన ఆయన వీరిద్దరినీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు, లోకేష్ ఆయనకు కర్తవ్య బోధ చేశారు. ముందుగా విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ను చాగంటి కోటేశ్వరరావు కలిశారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై చర్చించారరు. విద్యార్థుల్లో మహిళలు, పెద్దలు, గురువులపై గౌరవం పెంపొందించేలా ప్రత్యేకంగా పాఠ్యాంశాలు రూపొందించాలని నిర్ణయించామని, ఇందుకు మీ వంటి పెద్దల అమూల్యమైన సలహాలు అవసరమని లోకేష్ తెలిపారు. దీనికి స్పందనగా విద్యార్థుల్లో నైతిక విలువలు, సత్ప్రవర్తన పెంపొందించేందుకు తమ వంతు సలహాలు, సహకారం అందిస్తానని చాగంటి కోటేశ్వరరావు తెలిపారు.అనంతరం సీఎం చంద్రబాబుతో సలహాదారు చాగంటి భేటీ అయ్యారు. వీరి భేటీలో భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తెలిపారు. మంచి చదువు, ఉద్యోగం, భవిష్యత్ తో పాటు నైతిక విలువలు



కూడా అవసరమని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని సీఎం చంద్రబాబు చాగంటికి సూచించారు. నైతిక విలువలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని చాగంటిని కోరారు.స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయొచ్చని చంద్రబాబు ఆయనకు తెలిపారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని, వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లితండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్న కాలంలో అనేక అంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువల పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు. సుమతీ-వేమన శతకాలు, నీతి కథలు, మంచి మాటలు, ప్రత్యేక క్లాసుల ద్వారా విద్యార్థులు, యువతలో విలువలు పెంచేందుకు ప్రయత్నం చేస్తామని, విద్యాశాఖలో చేపట్టే కార్యక్రమాలపై ఇప్పటికే మంత్రి లోకేష్‌తో చర్చించానని చాగంటి కోటేశ్వరావు తెలిపారు.

# ప్రజలు రిజెక్ట్ చేసేవారే పార్లమెంట్‌ను కంట్రోల్ చేసేందుకు ట్రై చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

"ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దాని నుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నాను" అని మోదీ అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి.అంతకుముందు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం వల్లే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పులు తీసుకురాగలిగామని అణగారిన వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అన్నివర్గాల ప్రజలు సమాన ఓటు హక్కు వినియోగించుకోవడానికి కారణం అదేనని కొనియాడారు.

# కోస్తాంధ్రకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక.. దూసుకొస్తున్న తుఫాను!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

దక్షిణ బంగాళాఖాతం, తూర్పు హిందూ మహాసముద్రం మధ్య భాగాల్లో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గడిచిన 3 గంటల్లో గంటకు 30కిమీ వేగంతో వాయుగుండం కదులుతుంది. ప్రస్తుతానికి ట్రింకోమలీకి ఆగ్నేయంగా 530 కిమీ, నాగపట్నానికి 810 కిమీ, పుదుచ్చేరికి 920 కిమీ, చెన్నైకి ఆగ్నేయంగా 1000 కిమీ దూరంలో కేంద్రీకృతమైవుందని తెలిపింది. రాగల 24 గంటల్లో తీవ్రవాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఆ తర్వాత 2 రోజుల్లో వాయువ్య దిశగా తమిళనాడు-శ్రీలంక తీరాల వైపు వెళ్లే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ నెల 28, 29న నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, విశాఖ శ్రీకాకుళం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంది. కోస్తాంధ్రలో వాతావరణశాఖ ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని సూచించింది. దక్షిణకోస్తా తీరం వెంబడి రేపు గంటకు 50-70కిమీ, ఎల్లుండి నుంచి 55 -75కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. రైతులు పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపింది. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచుకోవాలని వెల్లడించింది. ఉద్యానవన పంట మొక్కలు/చెట్లు పడిపోకుండా నిలబడేందుకు కర్రలు/బాదులతో సపోర్ట్ అందించాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 29న విశాఖలో పర్యటించాల్సి ఉండగా... ఇప్పుడా పర్యటన రద్దయింది. ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, ప్రధాని పర్యటన రద్దు చేశారు. ఈ మేరకు పీఎంవో వెల్లడించింది.ప్రధాని తన పర్యటనలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు శంకుస్థాపన చేయడంతో పాటు, పలు రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులను జాతికి అంకితం చేయాల్సి ఉంది. మోదీ విశాఖ పర్యటన సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని భావించారు. ఈ సభ నుంచే ప్రధాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ప్రధాని సభ కోసం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్ లో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇప్పుడు పీఎంవో సమాచారంతో ఈ పనులు నిలిచిపోయినట్టు తెలుస్తోంది.

# సీఎం మార్గదర్శకత్వంలో టూరిజంను ముందుకు తీసుకెళతాం: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తీసుకువస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకెళతామని పవన్ స్పష్టం చేశారు. వారసత్వ ప్రాంతాలను గుర్తించి, వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పర్యాటక ప్రాంతాలు విశిష్టత తెలిపేలా ప్రచార కార్యక్రమాలు జరుపుతామని అన్నారు. టూరిజం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పవన్ వివరించారు. టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తున్నామని... ఆలయాల పవిత్రత కాపాడేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏపీలో టూరిజం అభివృద్ధికి అద్భుత మైన అవకాశాలు ఉన్నాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టూరిజం వల్ల అనేక దేశాలు అభివృద్ధి చెందా యని వెల్లడించారు. ఆలయాలు, పర్యావరణం, క్రీడలతో టూరిజం అభివృద్ధికి అవకాశం ఉందని, ఆ మేరకు ఆయా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.

# జైలుకెళ్తే సీఎం కావొచ్చని కేటీఆర్ భావిస్తున్నారు.. కానీ ఆ ఛాన్స్ కవిత కొట్టేశారు: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

జైలుకెళ్తే ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ భావిస్తున్నట్లుగా ఉందని, కానీ కేసీఆర్ కుటుంబంలో ఆ ఛాన్స్ ఆయన చెల్లి కవిత కొట్టేసిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం అదానీ సంకలో దూరిందని విమర్శించారు. కానీ ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అదానీకి పలు ప్రాజెక్టులు కట్టబెట్టారని వివరించారు. వాటిపై విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు.'నేను మొన్న ఓ పేపర్లో చూశాను... జైలుకు వెళ్లి వారంతా (సీఎం) అయ్యారని భావిస్తున్నాడు. ఆ లెక్కన మొదట వారి (కేటీఆర్) చెల్లెలు జైలుకు వెళ్లారు. అలా కూడా కేటీఆర్‌కు అవకాశం రాదు. అలాంటి అవకాశం ఏదైనా ఉంటే ఇప్పటికే ఆ ఛాన్స్ ఆయన చెల్లెలు కొట్టేసింది. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఆ ఫ్యామిలీలో పోటీని తట్టుకోలేక మాపై ఏడుపు' అని సీఎం మండిపడ్డారు. కేటీఆర్ అమెరికాలో చదువుకున్నాడు... పదేళ్లు మంత్రిగా పని చేశాడు... కాస్త ఆలోచించి మాట్లాడాలని సూచించారు.మహారాష్ట్రలో గొప్ప విజయం సాధించామని బీజేపీ చెబుతోందని, కానీ రెండు లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తించాలన్నారు. కర్ణాటకలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు, బెంగాల్‌లో ఆరు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఎక్కడా గెలవలేదన్నారు.

# ఆత్మీయత పెరిగితేనే అనేక లాభాలు..

మొదటిపేజీ తరువాయి

ఓ వైపు సంగీతాన్ని కూడా ఏర్పాటు చేసి కనువిందు చేసి అందులో తనని కూడా పాటలు పాడేలా చేసిన సంపాదక వర్గానికి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మహాగణపతి పాటను పాడి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజాభూమి క్రైం ప్రతినిధి, సింధు ఈవెంట్స్ మరియు ఎంటర్టైన్మెంట్ అధినేత కృష్ణ సింధు ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమములో చక్కని పాటలు పాడి అందరని ఆశ్చర్యపరిచారు ఆశయ్య.ఇక సభాధ్యక్షుడు రామమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన సభను ఉద్దేశించి పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు కోస్తాప్రభ ఎడిటర్ కూర్మా ప్రసాద్ బాబు మాట్లాడుతూ చిన్న పత్రికలంటే చిన్న చూపు ఉందని ఆ విధానానికి స్వస్తి పలికేందుకు అందరూ సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే గత ప్రభుత్వం పత్రిక ల పై జులుం ప్రదర్శన చేసి పత్రికా రంగం కుదేలు అయ్యేలా చేసిందని కేవలం మనలో ఐక్యత లేకపోకడమే కారణమన్నారు. సీనియర్ సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ అందరము ఐక మత్యముతో ముందుకు సాగుదామని అప్పుడే అన్ని సాధించు కోవచ్చని ఆయన అన్నారు. సభాధ్యక్షుడు ప్రజాభూమి ఎడిటర్ అంకిరెడ్డిపల్లె రామమోహన్ రెడ్డి మాట్లాడుతు దిగజారి పోయిన ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా వ్యవస్థ మరింత అట్టడుగు తొక్కివేయ బడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజానికి మూలమైన వ్యవస్థలలో నాలుగో వ్యవస్థ ఉన్నా పత్రికా వ్యవస్థ మిగిలిన మూడు వ్యవస్థ లకు సూచనలు చేసే స్థాయి నుంచి ఆ మూడు వ్యవస్థ లతోనే ముచ్చెమటలు పట్టేలా తయారు అయ్యిందని తెలిపారు.కేవలం మనలో ఉన్న అంతర్గత లోపాలు కలహాలు కారణం ఈ రోజు చిన్న పత్రికలంటే చిన్న చూపు ఉందని ఆ భావన తొలగి పోయేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గ్రేటర్ దినపత్రిక ఎడిటర్ కాకుమాను వేణు మాట్లాడుతూ రక్షణ విషయంలో కానీ ఇతర అంశాల విషయంలో వివిక్షకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. పలువురు పత్రికా సంపాదకులు తమ అమూల్యమైన సందేశం అందజేసి ఆత్మీయత చాటారు. అనేక కార్యక్రమాలు ఉన్నందున హజరు కాలేక పోతున్నా... మంత్రి కొలుసు పార్థసారథి.. కార్తీక వన సమారాధనలు అనేకం ఉండటం ఎవరి ఆహ్వానాన్ని కాదనలేని పరిస్థితి ఏర్పడిందని అందువల్ల ఇంతటి మంచి కార్యక్రమంలో పాల్గొన లేక పోయానని సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆయన్ను కలిసిన ఏపిఎస్ ఎస్ నాయకులతో అన్నారు.అయినప్పటికీ అన్ని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి పరిస్కారం చూపేందుకు కృషిచేస్తానని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఈ ఆత్మీయ సమావేశంలో అందరి ఐక్యత చూపించి చిన్న పత్రికల సత్తా ఏమిటో చుపిద్దామని సంఘం నిర్ణయం తీసుకుంది.అలరించిన సంగీత విభావరి...సింధు ఈవెంట్స్ మరియు ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ఎంతో ఆహ్లాదకరం సాగింది. గాయకుడు మంచి సంగీతాన్ని అందిస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఆశయ్య ,పాత్రికేయుడు గాయకుడు వలపర్ల సురేష్, మరో గాయకుడు లక్ష్మణ్ నాయక్, రాజా లతో ,పాత్రికేయురాలు గాయని సింధు చక్కని సంగీతాన్ని అందించినందుకు అభినందనలు తెలిపారు ఎపిఎస్ ఎస్ సంగం. ఇక భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

1 ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినప్పుడు పెద్ద పత్రికలకు ఇచ్చే ప్రకటనలలో కనీసం 30 శాతం అయినా చిన్న పత్రికలకు, ఎంప్యానల్ సబంధం లేకుండా యాడ్స్ ఇవ్వాలి.

2 స్థానిక పత్రికలకు ప్రింటింగ్ అవసరాల నిమిత్తం 60 శాతం సబ్సిడితో రుణసదుపాయం.

3. చిన్న, మధ్య తరహా పరిశ్రమల మాదిరి ప్రాంతీయ పత్రికల మనుగడ కోసం రాజధాని, మరియు అన్ని జిల్లా కేంద్రాలలో పత్రికల కార్యాలయాలు ప్రింటింగ్ యూనిట్ల స్థాపనకు సబ్సిడితో కూడిన భూ కేటాయింపు చేసి రుణాలు మంజూరు చేయాలి.

4 ప్రాంతీయ పత్రికల ఎడిటర్లపై జరిగే దాడులకు నివారించ డానికి ఒక ప్రత్యేక కమిటీ వేయాలి. వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

5 50 సంవత్సరాలు నిండిన సంపాదకులకు సీనియార్టి ప్రకారం నెలకు 15 వేలు పించన్ ఇవ్వాలి.

6. అక్రిడిటేషన్ కమిటీ, దాడుల నివారణ కమిటీల్లో ఎపిఎస్ఎస్కు రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్థానం కల్పించాలి.

7. ప్రాంతీయ పత్రికల ఎడిటర్లకు, పబ్లిషర్స్కు ప్రత్యేకమైన గుర్తింపును ఇవ్వడంతో పాటు వాహన కొనుగోల్లులో సబ్సిడిపై రుణాలు ఇప్పించాలి..

8 రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న ప్రాంతీయ పత్రికల సంపాదకులతో పాటుగా జర్నలిస్టులందరికి ఎన్టీఆర్ జర్నలిస్టు కాలనీగా నామకరణం చేసి ప్లాట్లు మంజూరు చేయాలి.

9 టోల్ గేట్లు దగ్గర అక్రిటిడేట్ జర్నలిస్టుల, ఎడిటర్ల వాహనాలకు ఉచిత రాకపోకల సదుపాయం కల్పించాలి.

10. రాజధాని ప్రాంతంలో ఉన్న ఎడిటర్లకు ఎన్టీఆర్ మీడియాటౌన్ షిప్పు ఏర్పాటుచేసి, అందులో ప్రింటింగ్ యూనిట్ల స్థాపనకు మరియు ఇండ్ల నిర్మాణాలకు స్థలాలను కేటాయించాలి.

11 అమరావతి ప్రాంతంలో ఎడిటర్ల అసోసియేషన్కు స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

12. ప్రాంతీయ పత్రిక ఎడిటర్ల పిల్లలకు కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్యతో పాటు విదేశీవిద్యను అభ్యసించేందుకు కూడా రాయితీ కల్పించాలి.

13. అసెంబ్లీ సమావేశాలకు పత్రికా సంపాదకులకు లాబీ, గ్యాలరీలలో శాశ్వత పాసులు ఇప్పించగలరు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు, పత్రికా సంపాదకులకు అందరికి కూడా అన్ని ఏ.సి. బస్సులలో కూడా రాయితీతో కూడిన పాసులు ఇప్పించగలరు.

14. డిక్లరేషన్ ప్రాంతంతో సంబంధం లేకుండా ఉమ్మడి అన్ని జిల్లాల్లో కనీసం రెండుకు తగ్గకుండా అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి.

15. ప్రభుత్వ కార్యాక్రమాలు జరిగే సమయంలో పాసులు మంజూరులో చిన్నపత్రికలను గుర్తించాలి.

16. స్థానిక పత్రికలకు ప్రింటింగ్ అవసరాల నిమిత్తం 60 శాతం సబ్సిడితో రుణసదుపాయం కల్పించాలి.

17. ఎపిఎస్ఎస్కు అక్రిడిటేషన్ కమిటీలో స్థానం కల్పించాలి...

18. గత టిడిపి ప్రభుత్వంలో సమాచార శాఖ మంత్రిగా పెంచలయ్య గారు చేసిన సమయంలో చిన్నపత్రికకు నెలకు 5 వేల రూపాయలు ఇవ్వాలని జీవో విడుదల చేశారు. గత జీవోను పునరుద్దరించాలి. ప్రస్తుతం మారుతున్న కాలంతో పాటు ధరలు కూడా అధికంగా ఉండటంతో దానిని 50 వేల రూపాయలకు చూయాలి.

# అర్ధరాత్రి అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

మాజీ సీఎం జగన్ అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె బహిరంగ లేఖ రాశారు.అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమని.. ఈ అక్రమ ఒప్పందాలతో 25 ఏళ్ల పాటు పాటు ప్రజలపై రూ.లక్షన్నర కోట్ల భారం పడుతుందని అన్నారు.

'విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిం చాలి. ఈ విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపిం చాయి. జగన్ ఏపీ పరువును తీశారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. అదానీ దగ్గర నుంచి గుజరాత్ యూనిట్ ధర రూ.1.99 పైసలకు కొంటుంటే, ఏపీ మాత్రం యూనిట్ ధర రూ.2.49 పైసలుగా అగ్రిమెంట్ చేసుకున్నారు.' అని షర్మిల మండిపడ్డారు. అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు మొత్తం సీఎంవో నుంచే నడిచాయని.. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి ఒప్పుకొన్నట్లు షర్మిల చెప్పారు. 'ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కూడా ఎలాంటి ప్రజాభిప్రాయం సేకరించకుండా, అదే కంపెనీ ఇతర రాష్ట్రాల్లో చేసుకున్న ఒప్పందాలను పరిశీలించకుండా వెంటనే ఆమోద ముద్ర వేశారు. అర్ధరాత్రి హడావుడిగా చేసిన అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి. అత్యవసరంగా సోలార్ పవర్‌ను కొనాల్సిన అవసరం ఏమొచ్చిందో, నిజానిజాలు ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలియాలి. అదానీతో ఒప్పందాల రద్దుతో పాటు కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. అలాగే 2019 నుంచి 2024 మధ్య అదానీతో జరిగిన ఒప్పందాల మీద పూర్తిగా విచారణ జరగాలి.' అని లేఖలో ప్రస్తావించారు.

'మన దేశం, రాష్ట్రం పరువు తీసేలా అంతర్జాతీయ మార్కెట్‌లో చర్చల మీద చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగు తున్నా మీ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు. ముడుపుల అంశంలో కనీసం మీరు నోరు విప్పడం లేదు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ ప్రాజెక్టుతో పాటూ, రోప్‌వే నిర్మాణం, బీచ్ శాండ్ ఉత్పత్తుల ప్రాజె క్టులు, కొత్తగా సోలార్, హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం గారిని డిమాండ్ చేస్తున్నాం. ముడుపుల వ్యవహారంలో అదానీ కంపెనీ చేసే కుట్ర ఏంటో తేటతెల్లం అయ్యింది. అమెరికా దర్యాప్తు సంస్థల ద్వారా అసలు విషయం బయటపడ్డాక మళ్లీ మీరు కూడా ఆ కంపెనీతోనే ముందుకు వెళ్తారా లేక రాష్ట్రంలో అదానీ గ్రూప్స్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడతారా తేల్చుకోవాలి. గంగవరం పోర్టు అదానీకి అమ్మడంపైనా విచారణ జరగాలి. గంగవరం పోర్టు తక్కువ ధరకు కట్టబెట్టడం వెనుక దాగి ఉన్న మర్మమేంటో కూటమి ప్రభుత్వం బయటపెట్టాలి. 2008న అప్పటి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం గంగవరం పోర్ట్ తిరిగి ప్రభుత్వపరం అయ్యేలా చర్యలు చేపట్టాలి.' అని లేఖలో పేర్కొన్నారు.

అక్టోబర్,



## ప్రత్తిపాడు ఆంధ్రా భద్రాద్రి శ్రీరామనామ క్షేత్రంలో రేపే లక్ష దీపోత్సవం

### - గోదా రంగనాథ గోష్ఠి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణ



ప్రజా భూమి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి శ్రీరామనామ క్షేత్రంలో గోదా రంగనాథ గోష్ఠి మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రేపు అనగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి లక్ష దీపోత్సవం కార్యక్రమం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గోదా రంగనాథ గోష్ఠి గురువర్యులు గుదిమెళ్ళ లక్ష్మణాచార్యులు,జయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం ఎంతో పుణ్యమని,ఈ శ్రీరామనామ క్షేత్రంలో జరుగుతున్న లక్ష దీపోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరమశివుడు ఆశీస్సులు పొందాలని కోరారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులైన చాట్ల పుష్పా రెడ్డి,రెడ్నం రాజా,పత్రి రమణ,గోగులు బుజ్జిలు మాట్లాడుతూ ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణం త్వరగా పూర్తవ్వాలనే సంకల్పంతో తలపెట్టిన లక్ష దీపోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని,భక్తులు యావన్మంది విచ్చేసి దీపాలను వెలిగించి స్వామివార్ల కృపా కటాక్షాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదా రంగనాథ మహిళా కమిటీ సభ్యులు,నాగ ఆంజనేయులు,మేడిద నాగార్జున పాల్గొన్నారు.

## పెంటకోట మోహన్ పొలంలో భారీ కార్తీక వన సమారాధన



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో జనసేన నాయకుడు పెంటకోట మోహన్ వ్యవసాయ క్షేత్రంలో సోమవారం భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా పెంటకోట మోహన్,సత్యవేణి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెంటకోట మోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పొలంలో నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన కార్యక్రమానికి పార్టీలకతీతంగా వచ్చి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్తీక వన సమారాధన ఎమ్మెల్సీ అనంతబాబు,నాయకులు వరుపుల తమ్మయ్యబాబు,బదిరెడ్డి గోవిందు,అలమండ చలమయ్య,మేడిశెట్టి సూర్యకిరణ్,దాసం శేషారావు,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,మైరాల కనకారావు నల్లల రామకృష్ణ,మీసాల రాజు,భీశెట్టి అప్పలరాజు,భేరి అరవిందస్వామి,శీరం శ్రీను,బుద్ధ గణేష్,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఏలేశ్వరం నుండి వాడపల్లి వరకు పాదయాత్ర చేపట్టిన బంక రాజు బంక రాజు పాదయాత్ర విజయవంతం అవ్వాలని చిన్న వ్యాపారస్తులు సంఘం ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లో చిన్న వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంక రాజు ఏలేశ్వరం నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సోమవారం పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా బంక రాజు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఏలేశ్వరంలో షాపులను అక్రమంగా రాత్రికి రాత్రే కూల్చివేసిన ఘటన చోటుచేసుకుందని,షాపులు మళ్లీ పునర్నిర్మాణం చేపడితే కాలినడకన శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి సన్నిధానానికి వచ్చి మొక్కు తీర్చుకుంటానని అనుకున్నానని ఆయన అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దయవల్ల షాపులు మళ్ళీ పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని,60 కుటుంబాల్లో వెలుగు నింపిన సందర్భంగా పాదయాత్రగా వాడపల్లి వెళ్తున్నారని ఆయన అన్నారు.బంక రాజు చేపట్టిన పాదయాత్ర విజయవంతం అవ్వాలని బిజెపి నాయకులు పైల సుభాష్ చంద్రబోస్, గౌరవ అధ్యక్షుడు అలమండ నాగేంద్ర కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు,ఏలేశ్వరం చిన్న వ్యాపారస్తుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డవలపర్స్ ఆఫీసు ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి నుండి ప్రతిష్టాత్మక సంస్థ మొదలైంది. ఈరోజు కాకినాడలో 'ఆదిత్య డవలపర్స్' పేరుతో మొదలైన ఆఫీసును ఆయన ప్రారంభించారు. లక్ష్మీరాజ్యం మొదటి బ్రోచర్ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతోమంది విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి, వారి జీవితాలను తీర్చిదిద్దడంలో 'ఆదిత్య' సంస్థ తోడ్పడిందని, దాని ప్రతిఫలంగా ఎంతోమంది విద్యార్థులు దేశవిదేశాలలో వారివారి వృత్తులలో స్థిరపడడం మనసుకు తృప్తి కలిగిందని ఆయన తెలియజేసారు.ప్రతి ఒక్కరికీ "సొంతింటి కల" అనేది ఉంటుందని, అది సాకారం చేసుకోవడం అందరికి సాధ్యపడడం లేదని, అలాంటివారికి అన్నివిధాలుగా అందుబాటులో ఉండేవిధంగా వెంచర్స్ డవలప్ చేసి అందించాలని, వారి కలలను సాకారం చేయడంలో కూడా సాయమందించాలని ప్రశాంత వాతావరణంలో, పచ్చని వనాల మధ్య రణగొణ ధ్వనులు లేని చోట పెద్దాపురంలో 'ఆదిత్య గ్రీన్ సిటీ' పేరుతో వెంచరు ప్రారంభించినట్లు, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసికొనవలసినదిగా ఆయన కోరారు. ఈ సంస్థ ప్రారంభోత్సవానికి ఆదిత్య యూనివర్శిటీ వైస్-ఛైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, నల్లమిల్లి భీమేశ్వర రెడ్డి, వీరభద్రా రెడ్డి మరియు పుర ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి,శంకుస్థాపన చేసిన 90వవార్డ్ కార్పొరేటర్



ప్రజా భూమి గాజువాక

90వ వార్డ్ లోని సుసర్ల కాలనీ లోని వంశీ సూపర్ మార్కెట్ నుండి నేషనల్ హైవే వరకు సీసీ డ్రైన్ లుకు సంబంధించి స్థానిక కాలనీ వాసులు, సమస్యను 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు సుసర్ల కాలనీ వంశీ సూపర్ మార్కెట్ నుండి , ఎన్ హెచ్ హైవే వరకు సుమారు 52.20 లక్షలు జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, శంకుస్థాపన చేసిన 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం , ఏవి వెంకట్ లక్ష్మీ, సీతారామరాజు నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సుసర్ల కాలనీ ప్రతినిధులు అజయ్ నాగేంద్ర కుమార్ భరత్ , జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మారుమోగిన శివాలయం

### "పాదగయకు పోటెత్తిన భక్తులు "





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా పాదగయ క్షేత్రంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున నుంచే ఆలయ పుష్కరిణిలో పవిత్ర స్నానమాచరించి కార్తీక దీపాలను వెలిగించి పుష్కరిణిలో విడిచి పెట్టారు. ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మారుమోగింది. భక్తులందరూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పారవశ్యంతో తమ భక్తిని చాటుకున్నారు. ఆలయంలో భక్తులు ఆ పరమశివుని దర్శించుకోవడం కోసం భక్తి భావంతో పిఠాపురం పాతగయ క్షేత్రంలో క్యూలైన్లో దర్శనం చేసుకుంటున్నా భక్తులు. క్యూలైన్ కాకుండా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని కావలసిన వ్యక్తుల్ని దర్శనం చేస్తున్న ఆలయ ఈవో ఎటువంటి ఫొటోలు కాల్ లేకపోయినా వాళ్ల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సిబ్బందిని పిలిపించి మరి శివుడు దర్శనం చేస్తున్న ఈవో పిఠాపురం పదో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ ఈ సంఘటన చూసి ఫోటో కాలు ఉన్నా ఫోటో లేకపోయినా కార్తిక సోమవారం ఆఖరి సోమవారం కాబట్టి ప్రాంగణమంతా రద్దీగా ఉంది కాబట్టి ఎవరైనా క్యూలోన్ మాత్రమే వెళ్లాలని రూల్ పెట్టినప్పుడు రూల్ ప్రకారం వెళ్లాలని కౌన్సిలర్ అన్నవరపు నగేష్ భక్తులు ఆలయ ఈ ఓ జగన్మోహన్ శ్రీనివాసుని ప్రశ్నించడం జరిగింది. ఈఓ కి కౌన్సిలర్ కి మధ్య చిన్న డిస్కషన్ కూడా జరిగింది. ఈఓ మళ్లీ ఇలాంటి పొరపాట్లు ఎప్పుడు జరక్కుండా చూసుకుంటానని ఈఓ అన్నారు. రద్దీగా ఉన్నప్పుడు అందర్నీ లైన్ లోనే పంపిస్తాను అనేసి చెప్పడం జరిగింది. ఆలయ సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది .భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. చంటి పిల్లలకు తల్లులు పాలిచ్చేందుకు ప్రత్యేక గృహాలను ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా ఆలయంలో పరిశుభ్రతను చేశారు. కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో పలువురు ప్రముఖులు ఆలయాన్ని సందర్శించారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషి.. -జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం ఈనెల 27న బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమం కింద జిల్లా అంతట ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకటరావు, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ తదితర అధికారులతో కలిసి జిల్లా అధికారులందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 27 ప్రారంభమై డిసెంబర్10 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద బాల్య వివాహాల నిర్మూలన, బాలల విద్య వంటి అంశాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా జిల్లా అంతట ప్రతి ఒక్కరు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కళాశాల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని అన్ని కళాశాల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా హౌసింగ్ కు సంబంధించి జియో ట్యాగింగ్, ఎన్పీసీఎల్ బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయించడం, హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ వంటి అంశాలపై మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

## డిసెంబర్ 8 వ తేదీ జరుగు ఐలాస్ రాష్ట్ర మొదటి మహాసభను విజయవంతం చేయండి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్,(ఐలాజ్)మొదటి రాష్ట్ర మహాసభ డిసెంబర్ 8 తేదీన కాకినాడ జిల్లా అన్నవరం,శ్రీ శేషాద్రి సదన్ లోజరుగుతుంది. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల ప్రయోజనాలు కాపాడడంలోనూ, ప్రజల హక్కులను కాపాడడం లోనూ ఐలాజ్ ముందుంటుంది. కోర్టులలో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులకు సౌకర్యాలు-ప్రయోజనాలు కల్పించాలని , న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని, న్యాయవిద్య చదువుతున్న విద్యార్థులకి కనీస వసతులు కల్పించాలని, మానవ హక్కుల కోసం- పౌర హక్కుల కోసం పోరాడే న్యాయవాదులపై ప్రభుత్వాలు నిరంకుశ నల్ల చట్టాలు ప్రయోగించడాన్ని ఆపాలని,న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐలాజ్ పిలుపునిస్తోంది . 60 సంవత్సరాలు పైబడిన న్యాయవాదులకు ప్రతీనెలా




పెన్షన్ ఇవ్వాలని , జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని , మహిళా న్యాయవాదులకు సరైన సదుపాయాలు కల్పించాలని, వారిపట్ల వివక్ష చూపకూడదని,బార్ కౌన్సిల్- బార్ అసోసియేషన్లలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం వుండాలని డిమాండ్ చేస్తుంది. ఈ క్రమంలోనే ఐలాజ్ తన మొదటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను కాకినాడ జిల్లా అన్నవరం, శ్రీ శేషాద్రి సదన్ లో డిసెంబర్ 8 వ తేదీన జరుపుకుంటుందన్నారు .ఈ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా ఐలాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి క్లిఫ్టన్ డి.రోజారియో హాజరవుతున్నారు.న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడడంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న ఐలాజ్ రాష్ట్ర మహాసభలో న్యాయవాదులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు కాకినాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి మహాసభ విజయవంతానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్క శ్రీనివాస్ , జాయింట్ సెక్రటరీ శంకర్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు బచ్చు రాజేష్, సయ్యద్ సాలార్,జె. వెంకటేశ్వర్లు, పి. కమల, రాగాల ఉమా మహేశ్వరరావు ,ఎన్. వీరభద్రరావు,ఐలాజ్ కన్వీనర్ బుగత శివ, సభ్యులు జోగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్లో సైబర్ నేరాల నివారణకు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.



ప్రజా భూమి కిర్లంపూడి

నేటి సమాజంలో సైబర్ నరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శ్రీహరి రాజు అన్నారు. జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బూరు గుడి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు మాట్లాడుతూ సమాజంలో పెరిగి పోతున్న సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేనే లేదన్నారు.అవగాహన తోనే సైబర్ నేరాల నివారణ తోనే సాధ్యమన్నారు.ఏదైనా సంస్థలు జీతాలు ఇచ్చి నియమించు కుంటాయి గాని డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇయ్యవు అనే విషయాన్ని గమనించాలన్నారు ఉచితంగా డబ్బులు జమ అంటే ఆ సైట్లు వల్ల రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ముందుగానే గమనించాలన్నారు మీ వ్యక్తిగత వివరాలు బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్, పాన్, ఓటిపి మొదలగునవి అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దుసులభంగా ఆన్లైన్లో లోన్ పొందవచ్చు అని సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ప్రకటనలు, లింక్స్ నమ్మి ఆన్లైన్లో రుణాలు తీసుకోవద్దుఅపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకండి. ఎదుటివారు నగ్నంగా ఉండి కాల్ రికార్డ్ చేసి పోలీస్ కేసు పెడతామని బెదిరిస్తూ ఉంటారు.సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత కణితి శివాలయంలో భారీ అన్న సమారాధన



ప్రజా భూమి గాజువాక:

జీవీఎంసీ 87 వార్డు పరిధిలోగల కార్తీక మాసం నాలుగో సోమవారం పర్వదిన సందర్భంగా పాత కణితి శివాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా కణితి గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని పూజలు పాలాభిషేకం జలాభిషేకం నిర్వహించారు అనంతరం పాత కణితి శివాలయంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు దాన్లో భాగంగా ""భారీ అన్న సమారాధన "" ప్రారంభించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కణితి గ్రామ కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి ప్రగాఢ వేణు బాబు, వైస్ ప్రెసిడెంట్ చిత్రాడ సన్యాసిరావు, దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు, ఎస్ సీతారామరాజు, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డేటి మోది నాయుడు, కాంద్రేగుల అప్పలనాయుడు, నర్రా రామారావు, చంద్రశేఖర్, నాని, మురళి, దాసరి రమణ, విభూషణ్, పాల్గొన్నారు

## టిడ్కో లబ్ధిదారుల సమస్యను పరిష్కరించాలి

### చైర్మన్కి జనసేన నేత నల్లం వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



టిడ్కో లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జనసేన సీనియర్ నాయకులు నల్లం శ్రీనివాస్ సోమవారం కాకినాడకు వచ్చిన టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్కు వినతి పత్రం సమర్పించారు. కాకినాడ నగరంలో పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను నల్లం కలిసారు. కాకినాడ పర్లో పేటలో జి ప్లస్ త్రీ విధానంలో 3071 లబ్ధిదారుల సొమ్ము 27 కోట్ల 9 లక్షల 90 వేల 715 రూపాయలు ఎండికి బదిలీ చేశారన్నారు. అందులో భాగంగా 2056 యూనిట్లు మాత్రమే మంజూరై 20లక్షల 56వేల రూపాయల వాటాలో లక్ష రూపాయలు లబ్ధిదారులు వాటాగా చెల్లించారన్నారు. టిడ్కో ఇళ్లు మంజూరు లేని కారణంగా 105 మంది లబ్ధిదారుల సొమ్ము ఆరు కోట్ల 53 లక్షల 90 వేల రూపాయలు ఆ శాఖ దగ్గర ఉందని అది తిరిగి వాళ్లకి పంపించలేదనని చెప్పారు.

టిడ్కో జాప్యం కారణంగా రద్దు కాబడిన లబ్ధిదారులు ప్రతిరోజు జనసేన, జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్, ప్రజాప్రతినిధుల ద్వారా వారికి రావలసిన లక్ష రూపాయలు నగదును చెల్లించమని లబ్ధిదారులు పలు మార్లు కోరుతున్నారని నల్లం చెప్పారు. 2056 మంజూరైన ప్లాట్లకు గాను 1152 మాత్రమే లబ్ధిదారులకు అందించారని మిగిలిన 904 మంది లబ్ధిదారులకు అందించలేదన్నారు. వారికి బ్యాంకు రెండు లక్షల 72వేల 500 రూపాయలు రుణం మంజూరు చేసి టిడ్కోకు చెల్లించి రిజిస్ట్రేషన్ పూర్తి అయినా ఇంతవరకు ప్లాట్ లబ్ధిదారులు అందివ్వలేదన్నారు. అయితే వాయిదాలు చెల్లించాలని బ్యాంకులు నోటీసులు ద్వారా లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నట్లు చెప్పారు. ఇదిగో ఇళ్ల గృహ సముదాయంలో ఇంకా మౌలిక సదుపాయాలు కల్పించలేదని వాటిపై దృష్టి సారించి లబ్ధిదారులు వెతలు తీర్చాలని అజయ్ కుమార్కు నల్లం వివరించారు.

# ఎన్నికల ముందు బి సి లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి.



ప్రజాభూమి ,బుట్టాయగూడెం.

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. మండలంలోని రెడ్డి గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కెవిపిఎస్)ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీలకి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు 50 సంవత్సరాల పైబడిన ఎస్సీ, బీసీలకు రూ.4000 రూపాయల పింఛన్ ఇస్తామని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం కూటమి ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్నప్పటికీ పెన్షన్ హామీ నెరవేరలేదని విమర్శించారు. 50 సంవత్సరాలు పైబడిన ఎస్సీ బీసీలకు పింఛను నమోదు చేసి, ఆదుకోవాలని ఫ్రాన్సిస్ అన్నారు. ఎస్సీ, బీసీలలో వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఉన్నారని, పెన్షన్ తో ఆర్థికంగా వారిని ఆదుకోవాలని కోరారు. నాణ్యమైన పౌష్టికాహారం ఆహారం తీసుకోపోవటం వల్ల వ్యవసాయ కూలీలలో శక్తి సన్న గిల్లుతుందని,వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అధిక ధరల వల్ల మంచి పౌష్టిక కరమైన ఆహారం తీసుకోలేని పరిస్థితిలో అనారోగ్యాలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రెడ్డి గణపవరం సచివాలయం అధికారికి ఆధార్ కార్డులు, వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో దుర్గారావు గంగుల గౌరయ్య, ఉమ్మడి ఏసు, విజయ, రమేష్, జి జానేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

## జంగారెడ్డిగూడెం ఆర్డివో యం.వి.రమణ..



ప్రజాభూమి, వేలేరుపాడు.

ఈనెల 26వ తేదీ వేలేరు పాడు మండల స్థాయిలో భూ సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవి.రమణ తెలిపారు. హారిక పత్రికలకు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల మేరకు వేలేరుపాడు మండలస్థాయిలో అన్ని రకముల భూ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించబడునని జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజినల్ అధికారి ఎం.వి. రమణ తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ యూనిట్-II, ఏలూరు తో కలిసి వేలేరుపాడు మండల తహశీల్దారు కార్యాలయం నందు మండలస్థాయిలో గల అన్ని రకముల భూ సమస్యలపై వినతి పత్రములు ఈనెల 26వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గం.ల నుండి స్వీకరించబడునని తెలిపారు. వేలేరుపాడు మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారము కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు.

# విద్యుత్ అనుమతులు లేకుండా విద్యుత్తును వినియోగించుకుంటున్న నర్సరీ యజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

- ఆటో కార్మికులకు ఆటోల పార్కింగ్ చేసుకోవడానికి స్థలం ఏర్పాటు చేయాలి
- ప్రస్తుత మార్కెట్ రేటు అనుగుణంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి



ప్రజాభూమి కుకునూరు

అక్రమంగా నిర్వహిస్తున్న నర్సరీలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బుయ్యన శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం నాడు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కి వచ్చిన ఆర్డీవో కి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం బృందం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ కుక్కునూరు మండలంలోని భువనగిరి అల్లిగూడెం ఇబ్రహీంపేట గణపవరం బంజరగూడెం రాయగూడెం వెంకటాపురం వేలేరు తదితర గ్రామాల్లో సుమారుగా 500 వరకు జామాయిల్ మొక్కలు పెంచి విక్రయించడం కోసం నర్సరీలు నిర్వహిస్తున్నారు యాజమాన్యాలు ప్రాథమిక నియమాలు పాటించకుండా ఎవరిష్టం వచ్చినట్లు వారు నర్సరీలను గిరిజన భూములను గిరిజనుల పేరుమీద గిరిజనితర్లు నర్సరీలు నడుపుతున్నారని ఇక్కడ ప్రాంతముకు చెందిన వారే కాకుండా తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు కూడా ఇక్కడ అమాయక గిరిజనులను మోసం చేస్తూ నర్సరీలు నిర్వహిస్తున్నారని అన్నారు ఆ నర్సరీలకు రెవెన్యూ అధికారుల నుండి అనుమతులు లేకుండా విద్యుత్ అధికారుల మీటర్ల బిగించి విద్యుత్ అక్రమంగా వినియోగించుకుంటున్నారని ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు దీనివలన మండలంలో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాటి అక్రమ నిర్వహణ వలన భూగర్భ జలాల మొత్తం వెనుకపోవడంతో అక్కడే ఉన్న చిన్న స్వర్ణకార రైతులు మరియు ప్రజలు మంచినీటి సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్రమ నర్సరీ నిర్వహణకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకొని సంబంధిత నర్సరీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయగలరని ఆటో కార్మికులకు మండల కేంద్రంలో పార్కింగ్ స్థలం కేటాయించి డ్రాపింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని పునరావసు కేంద్రంలో నిర్వాసితులకు ఇచ్చిన ఇండ్లు ప్రస్తుతం మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని సిపిఎం గా డిమాండ్ చేస్తున్నాం అన్ని సమస్యల వెంటనే పరిష్కరించుకుంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రశెట్టి నాగేంద్రరావు మండల కమిటీ సభ్యులు సాయికిరణ్ శాఖా కార్యదర్శి ఎండి పుల్లు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో కార్తీక దీపోత్సవం


## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం

కార్తీక మాసంలో సోమవారం ఆఖరి సోమవారం కావడంతో ఈ సందర్భంగా మండలంలోని వడ్డిగూడెం గ్రామం వద్ద వెలసీయున్న శ్రీ సతీ పార్వతి రుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి అర్ పురం శ్రీసాయి లక్ష్మి మెడికల్ షాపు యజమాని నాని, భద్రాచలం స్వాతి ఆసుపత్రి వైద్యులు కమల, కార్తీక పూజ సామగ్రి ఇత్యాది పూజా నిర్వహణకు సహకారం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఆ పరమేశ్వరుని కృపా కటాక్షాలను పొందారు.







# పేద ప్రజల అభ్యున్నతి కోసమే సిపిఎం పార్టీ పోరాటాలు, త్యాగాలు.

## సిపిఎం పార్టీ జాతీయకార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేసి పేద ప్రజలకు మేలు చేకూర్చిందని జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. బుట్టాయగూడెంలో సీపీఐ మండల నాయకులు బేతి కిషోర్ అధ్యక్షతన సీపీఐ మండల స్థాయి జనరల్ బాడి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వనజ మాట్లాడుతూ ఎన్నో సంస్కరణ ఉద్యమాలకు ఎర్రజెండా ఊపిరి పోసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. దున్నే వాడికి భూమి కావాలి అనే నినాదం తీసుకువచ్చి వ్యవసాయ కూలీలుగా ఉన్న పేద ప్రజలను సన్న, చిన్నకారు రైతులుగా కమ్యునిస్టు పార్టీ తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్లు లంచం తీసుకుని దేశ ప్రజానీకాన్ని మోసం చేస్తుందని విమర్శించారు. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లేక 64 శాతం రైతులు ఇతర రాష్ట్రాలకు వలస కార్మికులుగా వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి న్యాయమైన ధర ఇవ్వకుండా మోడీ



ప్రభుత్వం రైతుల ప్రాణాలతోచెలగాట మాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యం విషయంలో ప్రైవేట్ ఆస్ప త్రులను పెంచి పోషిస్తూ ప్రజా మరణాలకు ప్రభుత్వాలు కారణమవుతున్నాయని మండిపడ్డారు. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగావిద్య, వైద్య రంగాలను ప్రభుత్వాలు సమర్థవంతంగా నిర్వహించి, బడుగు బలహీన వర్గాల అభి వృద్ధికి తోడ్పడాలన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి, బలహీన వర్గాలకు మేలు చేసిన ఘనత కమ్యు నిస్టు పార్టీలకే చెందుతుందని వనజ తెలిపారు. భూసంస్కరణ చట్టంతో పాటు అనేక చట్టాలను ఎర్రజెండా సాధించిందని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యతిరేక ప్రజా పాలన దేశంలో కొనసాగుతుందని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడే ప్రతిఫలం దక్కుతుందని ఆమె తెలిపారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ



పన్నులు, అధిక ధరల భారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో ఆవిర్భవించి 100 సంవత్సరాల చరిత్రలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 26 న ప్రతి ఇంటిమీద ఎర్ర జెండా ఎగురవేసి భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉనికిని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని అక్కినేని వనజ ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య, వేలేరుపాడు సీపీఐ మండల కార్యదర్శి బాడిస రాము, మండల కన్వీనర్ చోడెం దుర్గ, సీపీఐ నాయకులు ఉయికే చంద్రం, తామ నాగమణి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్ర మధు, పిట్టా ప్రసాద్, కుంజా సోమరాజు, తెల్లం మూణేశ్వరరావు, మడకం దుర్గారావు, తెల్లం వీరమ్మ, గుండి నాగరత్నం, పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో ఉన్న ధాన్యానికి మద్దతు ధర

## తహసిల్దార్‌పి.వి.చలపతిరావు.



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ప్రభుత్వ నిర్మించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి, కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తహసిల్దార్ పీవీ.చలపతిరావు తెలిపారు. స్థానిక రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కార్యక్రమంపై రైతు సేవా కేంద్రం సహాయకులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లుకు సోమవారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ బుట్టాయగూడెం మండల పరిధిలో ఖరీఫ్ సీజన్లో 3600 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, సుమారుగా 9450 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు చెప్పారు. రైతులు పండించిన దాన్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందనితెలిపారు. ప్రస్తుతం మండల పరిధిలో గల రెడ్డి గణపవరం, జైనవారిగూడెం, బుట్టాయిగూడెం, విప్పలపాడు, నూతి రామన్నపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 28,000 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం అమ్మదలిచిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల ద్వారా వారి యొక్క పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తమ పేర్లు నమోదు చేయించుకున్న తర్వాత గోనె సంచులు తీసుకోవాలని తెలిపారు. ఏ గ్రేడ్ రకం దాన్యం క్వింటాలికి రూ.2320/- సాధారణ రకం ధాన్యం క్వింటాలికి రూ.2300/- కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. రైతులు బయట దళారులకు వారి ధాన్యం అమ్మి మోసపోవద్దని తెలిపారు. అవగాహన కార్యక్రమం అనంతరం బుట్టాయిగూడెం స్థానిక రైతు సేవా కేంద్రం నందుగల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు, పౌర సరఫరాల శాఖ అధికారిణి కె.పద్మావతి, పిఎస్ ఏ ఇంచార్జి సాయిబాబా, బుట్టాయిగూడెం విఆర్ఓ కె.పోతురాజు, రైతు సేవా కేంద్ర సహాయకులు, ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది హాజరయ్యారు. దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సొంత భవనం సమకూర్చడానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పలువురు సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు

# ఆర్యవైశ్యసంఘం నూతన అధ్యక్షునిగా అద్దంకి గిరి కుమార్ ఏకగ్రీవం



ప్రజాభూమి,టి నరసాపురం .

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండం సత్యనారాయణ మూర్తి , మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పసుమర్తి రాము అన్నారు.కార్తీకమాసం సందర్భంగా అద్దంకి జగ్గారావు తోటలో జరిగిన కార్తీక వనసమారాధన కార్యక్రమం విందుతో పాటు వినోదం, ఆటల పోటీలు,సన్మానాలతో ఘనంగా జరిగాయి.అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలు అయన ఆద్వర్యంలో జరిగాయి.గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా అద్దంకి గిరి కుమార్,కార్యదర్శిగా కొనకళ్ళ శ్రీను,కోశాధికారిగా వంటిపల్లి సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గిరి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా ఆర్యవైశ్య మహిళలు ఎప్పటి నుండో కలలు కంటున్న వాసవి క్లబ్ ను అతిత్వరలో ఎర్పాటు చేసి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎం సోమరాజు,కార్యదర్శి అద్దంకి రవి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాధంశెట్టి మల్లయ్య, అద్దంకి రామక్రిష్ణ,మండం ఆదిత్య లతో పాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీవో కు స్వాగతం పలికిన ఎన్డీఏ కూటమి అభ్యర్థులు

## మండలాన్ని యూనిట్గా తీసుకొని ప్యాకేజీ ఇవ్వాలి



ప్రజా భూమి కుకునూరు

మండలంలో భూ సమస్యలు మరియు అన్ని సమస్యలు పరిష్కరించుకోవడం కోసం ఎమ్మెల్యే ఎంపీ గారి ఆదేశాల మేరకు సోమవారం నాడు నిర్వహించిన గ్రీవెన్స్ డే కు వచ్చిన ఆర్డీవో ఎం.వి రమణకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిడిపి మండల అధ్యక్షులు ములిసెట్టి నాగేశ్వరావు మరియు నాయకులు జనసేన అధ్యక్షులు యుగంధర్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు ఈ గ్రీవెన్స్ డే లో బిజెపి కోశాధికారి వాడపల్లి లక్ష్మణాచార్యులు మరియు స్థానికులు మాట్లాడుతూ పోలవరం వల్ల ముంపుకు గురవుతున్న మా మండలాన్ని యూనిట్గా తీసుకొని అందరికీ ప్యాకేజీ ఇవ్వాలని 2017 కటాఫ్ డేట్ కాకుండా ప్యాకేజీ ఇచ్చే సమయానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని కోరారు సోమవారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ఆర్ అండ్ ఆర్ సమస్యలపై ముప్పాల శివ రవీంద్ర దండు నారాయణ రాజు వినతిపత్రాన్ని ఇచ్చి ఆర్డీవో ఎం వి రమణకు పూర్తిస్థాయిలో సమస్యను వివరించారు బ్లాక్ లు ప్రకారం చేసిన సర్వే తప్పులు తడకగా ఉందని 2022 వరదల్లో ముంపుకు గురవుతున్న గ్రామాలను 41.15 కంటూర్ లో చేర్చి పరిహారం ఇవ్వాలని కోరారు పలు సమస్యలతో ప్రతి ఒక్కరు ఈ గ్రీవెన్స్ డే ను సద్వినియోగపరుచుకున్నారు

# చాముండేశ్వరి ఆలయానికి పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి, వేలేరుపాడు.

కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని భూదేవి పేట, శ్రీ చాముండేశ్వరి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా అర్చకులు జానకి నందీశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం 4 గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక సోమవారం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

# అధికారులను అప్రమత్తం చేసిన శాసనసభ్యులు

## మండలంలోని రోడ్లకు మోక్షం బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

గత పాలకులు నిర్లక్ష్యం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని ప్రధాన రోడ్లు పూర్తిగా ధూమ్మ్మయ్యాయి యుద్ధ ప్రాతిపదికన నేడు పూర్తి పూర్తి చేయడానికి అధికారి గానాన్ని చేస్తున్నామని శాసనసభ్యులు బాల రాజు అన్నారు.జీలుగుమిల్లి మండల కేంద్రం ప్రధాన కూడలిలో జాతీయ రహదారి మరమ్మతులకు అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. స్పందించిన అధికారులు వారం రోజుల్లో రోడ్డు మరమ్మతులు పూర్తి చేస్తాం అన్నారు.పాలచర్ల రోడ్డులో సగం నిర్మాణం లో ఆగిన సిసీ రోడ్డు కి మోక్షం.పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నుండి సంబంధిత అధికారులకు ఆదేశం. నియోజవర్గంలో గుంతలు లేని రోడ్లు, పేదవారికి ఇల్లు, ప్రతి గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చేయడమే నా ఆశయం అని ఆయన అన్నారు.

# కన్నుల పండువగా కోటి కార్తీకదీపోత్సవం

## భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం



ప్రజాభూమి, బుట్టాయ గూడెం.

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా బుట్టాయ గూడెం గ్రామ దేవత గంగానమ్మ ఆలయం వద్ద కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామ పురోహితులు అనిపెద్ది రామకృష్ణశర్మ, అనిపెద్ది సందీప్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం శివపార్వతుల కళ్యాణం,కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. శ్రీ విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన కోటి దీపోత్సవ కార్యక్రమం, శివపార్వతుల కళ్యాణం, సుమారు మూడు కోట్ల దీపాలతో కార్తీక దీపోత్సవం జరిపించారు. పురోహితులు రామకృష్ణ శర్మ కార్తీకమాస విశిష్టతపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ పర్యవేక్షించింది.



## దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించండి :చలో విజయవాడ

ప్రజాభూమి, కాకినాడరూరల్



రాష్ట్రంలో దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కోరుతూ వచ్చే నెల 5న 'ఛలో విజయ వాడ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, రక్షణ, సమాజ సంరక్షణ కోసం కోటి మంది హిందువుల మద్దతు కోరుతూ స్కానింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని రవిశంకర్ పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా, చందర్రావు ,అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధికి గొల్లప్రోలు నుండి పాదయాత్ర

### భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

ప్రజాభూమి,గొల్లప్రోలు



కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు గొల్లప్రోలు నుండి అన్నవరం సత్యదేవుని సన్నిధికి పాదయాత్రగా వెళ్లారు. స్థానిక కనకదుర్గ అమ్మవారి ఆలయం నుండి సుమారు 3వేల 500 మంది భక్తులు ఆదివారం మహా పాదయాత్రగా బయలుదేరి శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈపాదయాత్రను పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవోతో మాట్లాడి మర్రెడ్డి భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గడిచిన మూడు రోజులుగా జనసేన మామిడాల సూరిబాబు, బస్సా చిట్టిబాబు,బలిరెడ్డి గంగబాబు,అక్కిరెడ్డి శ్రీను తదితర నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఉదయమే పాదయాత్రకు విచ్చేసిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపకులు జ్యోతుల శ్రీనివాస్ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిలిస్ట్ మృతి

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం రామేశంపేట లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న వారిని వ్యాన్ ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు వివరాల మేరకు కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన తాటిపాక గంగరాజు (28) తన భార్య పిల్లలతో రంగంపేట గ్రామంలోని కోళ్ల ఫారం లో నివాసం ఉంటున్నట్లు, సోమవారం తన కుమారుడు అనిల్ కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆనూరు హాస్పిటల్ కు స్కూటీ పై తీసుకుని వెళ్తుండగా అదే సమయంలో అతనికి ఎదురుగా ఆనూరు వైపు నుండి రామేశ%శీ%పేట వస్తున్న వ్యాన్ డ్రైవర్ తన వ్యాన్ వేగంగా అజాగ్రత్తగా నడపడంతో గంగరాజు నడుపుతున్న స్కూటీ ను ఢీకొట్టాడు. గంగరాజు అతని కొడుకు అనీల్ రోడ్డుపై పడిపోగా గంగరాజు తలకు బలమైన రక్తపు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని కుమారుడు అనిల్ కు కుడి కాలుకు గాయాలు అయ్యాయని గంగరాజు భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి ఎస్సై శివనాగ బాబు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆంధ్రాబ్యాంక్

ప్రజాభూమి గండేపల్లి




గండేపల్లి మండలం జడ్ రాగంపేట యూనియన్ బ్యాంక్ ఆవరణలో తెలుగు పితామహుడు ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతి వేడుకలు ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ కె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండలం వినియోగదారుల ఫారం కన్వీనర్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై బోగరాజు పట్టాభి సీతారామయ్య విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా కొండ బాబు మాట్లాడుతూ 1923 వ సంవత్సరంలో తెలుగువారికి ఒక బ్యాంకు ఉండాలని ఉద్దేశంతో ఆ రోజుల్లో ఆంధ్రా బ్యాంక్ పేరుతో బ్యాంకు స్థాపించి 101 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రవిచంద్ర, ఆర్ విజయ్ కుమార్, ప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వాలేంటిర్లను విధుల్లోకి తీసుకోవాలనీ ఎంపీడీవో కు వినతి పత్రం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి అమలు చేయాలని, తక్షణమే వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలనీ, కోరుతూ సి ఐ టీ యూ ఆద్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈసందర్భంగా సి ఐ టీ యూ నాయకులు, వాలంటీర్లు, రేఖపల్లీ జంక్షన్ నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకూ ర్యాలీగా వెళ్లి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఓట్ల కోసం గ్రామ వాలంటీర్లను వీదుల్లోకి పోసుదుని, పదివేలు జీతం ఇస్తాని చెప్పిన చంద్రబాబు, నేడు ఒక్క మాట కూడా మాట్లడకుండా ఉండటం సరైనది కాదని, తక్షణమే వాలంటీర్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి, విదుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో విఆర్.పురం మండల కమిటి అధ్యక్షులు సోడి రవి, మండల కార్యదర్శి కదల. జనార్మన్ రెడ్డి, మండల కమిటీ మెంటర్పై కుంజ వెంకటేష్, మండల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## యనమల దివ్య గెలుపును ఆకాంక్షించిన శ్రీ వెంకట దుర్గా కోలాట బృందం

### దివ్యమ్మ పదోన్నతిని స్వాగతిస్తూ అన్నసమారాధన

ప్రజా భూమి కోటనందూరు



.కోటనందూరు మండలం అల్లిపూడి శ్రీవెంకట దుర్గా మహిళా కోలాట బృందం ఏర్పాటు చేసిన మహా వనసమారాధనను తెలుగు దేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ పసగడుగుల రాంబాబు మంగతాయారు దంపతులు ప్రారంభించారు. యనమల దివ్యగెలుపు నకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పెద్దాయన యనమలకు మాటిచ్చిన కోలాట బృందం సభ్యులు ఆమె నుదుటన విజయ తిలకం దిద్ది గెలుపులో ఉడతాభక్తిగా పనిచేసారు.యనమల దివ్య గెలుపును పురస్కరించుకుని కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని అల్లిపూడి గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ మీడియా కోఆర్డినేటర్ పసగడుగుల రాంబాబు మంగతాయారు దంపతులు మహాఅన్నసమారాధనను ప్రారంభించారు గ్రామపెద్దలు పురజనులు భారీ సంఖ్యలో తరలివచ్చి అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారులాలం బాబులు,లాలం రమణ,అంకంరెడ్డి గొల్ల,బత్తి శ్రీను, లాలందేముళ్ళ, చింతకాయల సాయి,కాళ్ల ప్రసాద్,పారుపల్లి నారాయణమ్మ, పారుపల్లి గంగ, గోదారి సచ్చు,కాళ్ళ లక్ష్మి,ప్రభావతి, చింతకాయల చిన్నారి,కాళ్ల రత్నం,అంకంరెడ్డి రాజు చింతకాయల సత్యవతి,గైరమ్మ,బోలెం లీలాదేవి,,డి మౌళిక,ఆర్ రాకేష్ ,కాపారపు రాజేశ్వరి, బి.పావని, పర్య వేక్షణలో పసగడుగుల రాంబాబు మంగతాయారు దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది



## అద్వాన్న స్థితిలో గొల్లప్రోలు- తాటి పర్తి పుంత రోడ్డు

### ప్రమాదాల బారిన వాహనదారులు

ప్రజాభూమి, గొల్లప్రోలు



నిత్యం పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఆ రహదారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పెద్దపెద్ద గోతులు ఏర్పడి వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నా కనీసం మరమ్మతులు కూడా చేయించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు–తాటిపర్తి పుంత రోడ్డు శిథిలావస్థకు చేరుకుని కొన్ని సంవత్సరాలు గడిచినా అద్వాన స్థితిలో ఉన్న ఈ రోడ్డు పునర్ నిర్మించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పుంత రోడ్డు తాటిపర్తి, చిన్న జగ్గంపేట, వన్నెపూడి, కొడవలి తదితర గ్రామాలకు దగ్గర దారి కావడంతో నిత్యం వందలాదిమంది ఈ మార్గం కూడా నే రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే రైతులు కూడా తమ పొలంలో పండిన పంటను ఈ మార్గం ద్వారానే గ్రామంలోనికి తరలిస్తారు. రైతులు, రైతు కూలీలు పొలం పనులు చేసుకునేందుకు కూడా ఈ రహదారినే వినియోగిస్తారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ గ్రావెల్ టిప్పర్లు రాత్రి పగలు అనే తేడా లేకుండా రాకపోకలు సాగించడంతో ఈ రోడ్డు పూర్తిగా శిథిలమైంది. పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో వర్షాలు కురిసినప్పుడు ఈ గోతులలో నీరు చేరి ఏది గొయ్యో, ఏది రహదారో తెలియక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఈ రహదారిలో ప్రయాణించాలంటే వాహనదారులకు కత్తి మీద సామే. వర్షాకాలంలో నిత్యం రైతులు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు నిర్మాణం సంగతి అటు ఉంచితే కనీసం గోతులు పూడ్చే పనులు కూడా చేపట్టకపోవడంతో స్థానికులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు స్థానిక రైసు మిల్లు యజమాని, ఇతర వ్యాపారులు కలసి కొంతమేర గోతులు పూడ్చినప్పటికి సుద్ద గడ్డ వరదలకు గోతులలో మట్టి కొట్టుకుపోయి పరిస్థితి మరల మొదటికి కొస్తోంది. యిప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గొల్లప్రోలు– తాటిపర్తి పుంత రోడ్డును పునర్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవార పూజలు



ప్రజాభూమి, గొల్లప్రోలు

కార్తీకమాసం సోమవారం కావడంతో భక్తి శ్రద్ధలతో శివాలయాలలో భక్తులు పూజలు నిర్వహించారు.గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలోశ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి వేకువ జాము నుండి సర్వదర్శనాలు కల్పించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు స్వామివారికి విశేషాభిషేకాలు నిర్వహించి, విశేష అలంకరణతో పంచ హారతులు సమర్పించారు.కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణంలో సాలిగ్రామ, దీప దానాలు చేశారు. గొల్ల ప్రోలులోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నండి భక్తులు బారులుతీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పెదబాబీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## హరిజనవాడ గ్రామ ప్రజలు పాలు సమస్యల పై తహసిల్దార్‌కు, ఎంపీడీవో కు వినతి పత్రాలు అందజేత

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల పరిధిలోని వి.ఆర్.పురం బీసీ కాలనీ హరిజనవాడ ప్రజలు, గ్రామ అభివృద్ధి ,సంక్షేమం ,ఉపాధి కోసం మండల తహసిల్దార్, ఎంపీడీవో లకు వినతి పత్రం సోమవారం అందజేశారు. గత 50 సంవత్సరాలు నుండి హరిజనవాడలోని ప్రజలకి జరగని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు లైన్లు, మినీ అంగన్వాడీ కేంద్రం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ,మినీ వాటర్ ట్యాంక్, చేతిపంపులు నిర్మాణం, స్మశాన వాటిక రహదారి మరియు షెడ్డు ఏర్పాటు కొరకు, మరీ ముఖ్యంగా చదువుకున్న యువతి,యువకులు చేతివృత్తుల, ఉద్యోగ కల్పనకు మాదిగలుకు ఎంతో కాలంగా నుండి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్త పరుస్తూ అధికారులకు విన్నవించుకున్నారు. పోలవరం సమస్య కొంతకాలం నుండి వీడని చిక్కుముడిలా ఉందని, ఆ సమస్య త్వరగా పరిష్కరించాలని, బీసీ కాలనీ దళితవాడలోని ప్రజలు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బింగి విష్ణుమూర్తి, గడ్డం కృపారావు, ములకలపల్లి సరోజినీ, మద్దూరి శ్రీనివాసరావు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వవన సమారాధనలతో పుణ్యఫలం : ముదునూరి



ప్రజాభూమి శంఖవరం :

కార్తీక మాసంలో పూజలు, వన సమారాధనలతో పుణ్యఫలం దక్కుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. సోమవారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో కాపు కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి తొలుతగా ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. మురళీకృష్ణ రాజు మాట్లాడుతూ కార్తీక మాసంలో ఉసిరి చెట్టును పూజించి ఆ చెట్టు నీడలో భోజనాలు చేస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలితం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయని, ఈ వనభోజనాలు ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్యాన్ని ఇస్తాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు, గుమ్మడి రామకృష్ణ,మాగాపు శివ, పాల్గొన్నారు

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం మల్లేపల్లి హైస్కూల్ లో సబ్ ఇన్స్పెక్టర్ యువి శివ నాగబాబు ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు మహిళా రక్షక్ మీటింగులో భాగంగా సైబర్ నేరాలు, చెడు వ్యసనాలు మరియు రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుధా మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖండ భారత వాణి లో సహస్ర దీపాలంకరణ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం స్థానిక సుర్యారాయ విద్యనంద గ్రంధాలయ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆర్ఎస్ఎస్ నగర శాఖ సత్య రామ చంద్ర రావు ఆధ్వర్యంలో అఖండ భరతవానిలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం అటు దేశ భక్తి ఇటు దైవ భక్తి మిళితం చేస్తూ నిర్వహించారు... దేశ వ్యాప్తంగా ఉన్న జ్యోతిర్లింగ ,పంచారామ , చార్ధామ్ ,శక్తి పీఠ క్షేత్రాలకు ప్రతీకలుగా పార్థివ శివలింగాలను ఏర్పాటు చేసి కార్తీక దీపాలను వెలిగింప చేశారు. అనంతర కార్యనిర్వాహకులు మీడియాతో మాట్లాడుతూ సనాతన ధర్మం, దేవాలయాల పరి రక్షణ బాధ్యత ప్రతి హిందువు పై ఉందని.జనవరి 5వ తేదీ న విజయవాడలో హైందవ శంఖారావం అనే అనే బృహత్ర కార్యక్రమం జరగనుంది అని ఈ కార్యక్రమం పై దిశ నిర్దేశం చేసేందుకు సన్నాహక సమావేశం డిసెంబర్ 8 వ తేదీన పిఠాపురం లో జరుగుతుంది అని ప్రతి హిందూవు ఈ కార్యక్రమం లో పాల్గొని ధర్మరక్షణకు నన్ను మీయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కొండెపూడి శంకర్రావు అల్లవరపు నగేష్ మాస్టారు ప్రసాదు నాలం స్వామి శంకరు వాసు పాల్గొన్నారు.





## శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కార్తీకమాసం నాలుగోవ సోమవారం శుభ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యక పూజలు చేశారు.ఆలయ పేద పండితులు శాస్త్రోత్కంగా ఆశీర్వచనాలు అందించారు.ఆయన వెంట పిఠాపురం మండల్ వైఎస్సార్సీపీ నాయకుడు ముమ్మిడి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద దీపోత్సవం

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరు లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కార్తీక సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి ఆలయ పురోహితులు వైష్ణవు దాసు నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీరభద్రరావు, రావిపాటి గోవిందు, కాపుగంటి బాబులు, చింతపల్లి సుబ్బారావు, చింతపల్లి అబ్బు, చింతపల్లి లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు

# మతుకుమిల్లిలో ఆగని మట్టి తవ్వకాలు!

- వ్యక్తి సమాచారంతో కదిలిన రెవిన్యూ అదికారులు.
- ఒక జెసిబి రెండు ట్రాక్టర్లు సీజ్.
- పోలీసుస్టేషన్ తరలింపు మైనింగ్ అదికారులుకు సమాచారం.




ప్రజాభూమి, రామచంద్రపురం

కాజులూరు మండలం బంధనపూడి రెవిన్యూ పరిదిలో అనుమతి లేకుండా మళ్ళీ మట్టి తవ్వకాలు యదేచ్చేయగా కొనసాగుతున్నాయి.దీంతో ఒక వ్యక్తి సమాచారంతో రెవెన్యూ యంత్రాంగం కదిలింది .వెంటనే మట్టితవ్వుతున్న స్పాట్ కి వెళ్లి ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. వీటిని గొల్లపాలెం పోలీస్ స్టేషన్కు తరలించారు. వివరాల్లోకెళితే బంధనపూడి రెవెన్యూ పరిధిలో మతుకు మిల్లి గ్రామం వద్ద గత కొద్ది రోజుల క్రితం అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగాయి. అప్పట్లో రెవెన్యూ యంత్రాంగం వెళ్లే అనుమతులు లేని కారణంగామట్టితవ్వకాలను నిలిపివేశారు.వాస్తవానికి మట్టి తవ్వుకొని తరలించాలంటే మైనింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి. కాని ఇంత జరిగినా అధికారుల హెచ్చరికలను సైతం ఖాతరు చేయకుండా ఆదివారం మళ్లీ యధాప్రకారం మట్టితోలకాల ప్రారంభించారు. ఇష్టారాజ్యంగా మట్టిని గ్రామాలు మీదుగా తరలించుకుపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయమై కాజులూరు తహశీల్దార్ శివకుమార్ ని వివరణ కోరగా మట్టి తవ్వకాలు మళ్ళీ ప్రారంభించారని తెలిసి ఆర్ఐ ,వీఆర్వోలను పంపించడం జరిగిందన్నారు. అక్కడ స్పాట్లో మట్టి తవ్వుతున్న ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందని ,వాటిని గొల్లపాలెం పోలీస్ స్టేషన్కు తరలించి మైనింగ్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తాహసిల్దార్ శివకుమార్ తెలియజేశారు.

## సామూహిక ప్రత్యేక పూజలు! భారీ అన్నదాన సమారాధన.

ప్రజాభూమి, రామచంద్రపురం.



కార్తీక నాల్గవ సోమవారం పురస్కరించుకుని అస్సన్నపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో ఉండి వీరభద్ర శర్మ బృహ్యాత్వంలో ప్రతేక అభిషేకాలు పూజలు సామూహికంగా ఘనంగా నిరహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామస్థులు భక్తులు సహకారంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.కార్తీక మాసం ఆఖరి సోమవారం సంధర్బంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించను! కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఫైర్

-చేసిన వారిపై సివిల్ , క్రిమినల్ కేసులు ఉంటాయి.
-అమాయక ప్రజలు వైసిపి నాయకులు ఉచ్చులో పడొద్దు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు కావాలని అమాయక ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని అందులో భాగంగానే రామచంద్రపురం లోని భూ సమస్యల్లో కావాలని తన పేరు వాడుతున్నారని అలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టిసుభాష్ హెచ్చరించారు.ఈమేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసంర్బంగా ఉద్దేశించి మాట్లాడుతూ ఎందుకంటే నామీద ఆరోపణలు చేస్తే వాళ్ల భూ సమస్యలు తొందరగా తీరుతాయని మంత్రి పై ఆరోపణలు చేయండి వెంటనే మీమీ సమస్య పరిష్కారం అవుతుందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అల్యాండ్ కి తనకు ఎలాంటి సంబంధం లేదని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేసారు. ఇదేవిధంగా గతంలో వైసిపి నాయకులు పిల్లి సూర్య ప్రకాష్ కూడా నాపై నిరాఆధారిత తప్పుడు ఆరోపణలు చేశారని, ఆయనకు లీగల్ గా నోటీసులు పంపడం జరిగిందని తెలిపారు. ఆ నోటీసులుకైనా సమాధానం చెప్పకపోగా ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారని,కాబట్టి ఎవరైనా తప్పుడు ఆరోపణ చేస్తే వారిపై సివిల్ , క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.వారం రోజుల్లో నాపై ఆరోపణ చేసిన వారు సరైన ఆధారాలతో రావాలని ఆయన ఈసందర్భంగా సూచించారు.

## విభిన్న ప్రతిభావంతురాలు నాగులపల్లి ఆదిలక్ష్మికి ట్రై సైకిల్స్ అందజేసిన..జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో దరఖాస్తు చేసిన వెంటనే నాగులపల్లి ఆదిలక్ష్మికి ట్రై సైకిల్ అందచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి రాజమహేంద్రవరం 45వ వార్డులో నివాసముంటున్న మానసిక దివ్యాంగురాలు నాగులపల్లి ఆదిలక్ష్మికి రు. 8,500 రూపాయలు విలువ గల ట్రై సైకిల్ ను అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లాలంటే మరొకరిపై ఆధారపడి పరిస్థితి ఉంటుందని, వారికి చేదోడుగా సహాయకారిగా ఉండేందుకు ఉచితంగా మూడు చక్రాల సైకిల్స్ ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. ఈ సందర్భముగా ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారి అభ్యర్థన మేరకు బ్యాటరీతో కూడిన ట్రై సైకిల్ కూడా అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ టి. సీతారామమూర్తి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా రామచంద్రపురంలో కరాటి పోటీలు!

- రాష్ట్ర నలుమూలల నుండి 1000 మంది హాజరు
- 420 పాయింట్లతో కోనసీమ జిల్లాకు ప్రథమ స్థానం
- 200 పాయింట్లతో విశాఖ జిల్లాకు రెండో స్థానం





ప్రజాభూమి ,రామచంద్రపురం.

రామచంద్రపురం ఆర్.సి.ఎమ్ నందు 24వ రాష్ట్ర స్థాయి కరాటి పోటీలు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది క్రీడాకారులు మధ్య ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఆర్గనైజర్ బి.కె. రత్నం ఆధ్వర్యంలో ఈపోటీలను నిర్వహించినారు. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలాల నుంచి సుమారు వేయ్యిమందికి పైగా బాలా, బాలికలు పాల్గొనగా ఆదివారం ఉదయం 8గంటలకు నుండి రాత్రి 12గంటల వరకు ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. నల్లమిల్లి జనార్ధన రెడ్డి చేతులు (చంటిరెడ్డి), మోడరన్ విద్యాసంస్థల అధినేత లైన్ జివి.రావు , జి.ఆనంద బాలు, చైతన్య రైస్ మిల్లి బాబులు రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు కాగా కరాటే పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వారిలో మొదటి స్థానం అంబ్కేదర్ కోనసీమ జిల్లాకు చెందిన టీమ్ 420 పాయింట్లతో గెలు పొందగా, 200పాయింట్లతో రెండవ స్థానంలో విశాఖ జిల్లా టీమ్ కైవసం చేసుకుంది, అలాగే 150 పాయింట్లతో కాకినాడ జిల్లా టీమ్, 115 పాయింట్లతో తూర్పు గోదావరి జిల్లా టీమ్ విజేతలుగా నిలిచారు విషయాన్ని మాస్టార్ రత్నం తెలిపారు. బాలరు బ్లాక్ బ్లేట్ సీనియర్ మొదటి స్థానం పి. గణేష్, రెండవ స్థానం బి. రవితేజ, బాలికల బ్లాక్ బ్లేట్ మొదటి స్థానం కె.లేఖ నిహారిక, రెండవ స్థానం ఎస్.కె.రిణా గెలిచినట్లు మాస్టర్ రత్నం తెలిపారు.కాగా అంబెద్కర్ కోనసీమ జిల్లా టీమ్ కి అత్యధికంగా మెడల్స్ రావడంతో పాటు ట్రోఫీ కూడా కైవసం చేసుకున్నారు.దీతో వీరిని ఇక్కడకు హాజరైన ప్రముఖులు అభినందించారు.

# స్వామి అయ్యప్ప ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి!

### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్ర ప్రజలంతా అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. సోమవారం రామచంద్రపురంలో శివాలయంలో మంత్రి సుభాష్ ప్రభుత్వ పిఏ పోలవరపు. జయ మణికాంత్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారుల 41 రోజుల దీక్ష పూర్తి చేసుకుని, గురు స్వామి చెంత ఆశీర్వాదాలుతో ఇరుముడి కట్టుకుని, సమర్పణకు శబరిమల వెళుతున్న అయ్యప్ప మాలదారులతో కలిసి మంత్రి సుభాష్ పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారణలో ఎంత నియమ,నిబంధనలతో జీవిస్తారో,ఇరుముడి సమర్పించిన అనంతరం కూడా అదే దైవభక్తి, నిబద్ధతతో జీవించాలని మంత్రి సుభాష్ కోరారు. అయ్యప్ప గొప్ప ధర్మశాస్త్ర అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ధర్మబద్ధంగా, హిందూ ధర్మ సాంప్రదాయాల పరిరక్షణకు కంకణ బద్ధులై జీవించాలని ఆకాంక్షించారు. రామచంద్ర పురం శివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్తో పాటు, నియోజకవర్గంలోని పలువురు పెద్దలు పాల్గొని అయ్యప్ప మాలదారులకు ఆశీస్సులు అందజేశారు.

# ఖాదీ, చేనేత వస్త్రాలను కొని ప్రోత్సహించాలి: వారంలో ఒక రోజు తప్పనిసరిగా చేనేత వస్త్రాలను ధరించాలి.

**డిజిటల్ లావాదేవీలు నిర్వహణా సామర్థ్యం పెంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సందర్భంగా జిల్లా చేనేత – జౌళి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశం ద్వారం హాల్లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల ప్రదర్శనను కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి రు.1830/–లు విలువగల చేనే చీరను కొనుగోలు చేసి ఫోన్ పే ద్వారా ధరను చెల్లించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా లక్షలాది మంది కార్మికులకు జీవనోపాధి చూపించవచ్చనన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే చేనేత వస్త్రాల వినియోగం మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు వారంలో ఒక రోజు తప్పనిసరిగా చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. చేనేత – జౌళి శాఖ పరంగా తమ ఉత్పత్తులను మార్కెట్ సౌకర్యాన్ని మరింత పెంచుకునేందుకు డిజిటల్ లావాదేవీలు నిర్వహణా సామర్థ్యం పెంచుకోవాలన్నారు. ఎంపిక చేసిన వస్త్రాలపై 30 శాతం రాయితీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డి ఆర్ వో టి. సీతారామమూర్తి, చేనేత – జౌళి శాఖ సహాయ సంచాలకులు పెద్దిరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అంది ప్రతిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే ప్రతి అర్జీ పైనా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టరు డిఆర్ఓ, మదన్ మోహన్ రావు, డి ఆర్ డి ఎ పి డి శివశంకర్ ప్రసాద్ డ్వామా పీడి మధుసూదన్ ప్రజల నుంచి ు వినతులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరోజు కారోజే తమ లాగిన్ కి వచ్చిన అర్జీలను ఓపెన్ చేయాలని, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచే యాలని అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి లోనే కాకుండా మండల, మునిసిపల్, డివిజనల్ స్థాయిలోనూ అర్జీల స్వీక రణకు ప్రభుత్వం ఏర్పా ట్లు చేసినందున ఈ అవ కాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నా రు. డివిజన్, మండల స్థాయిల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ప్రజలు అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారా నికి ఆదేశాలుజారీ చేయా లన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా సత్వర పరి ష్కారం చూపాలని తెలిపారు గ్రామ, మండల స్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యల గూర్చి కూడా ప్రజలు జిల్లా కార్యాలయానికి వస్తున్నారని, అందువల న ప్రజలకు డబ్బు, సమ యం వృదా అవుతున్నా యన్నారు. ప్రతి సోమవా రం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో గల తహశీల్దార్ మరియు ఎమ్.పి. డి.ఓ కార్యాల యంల వద్ద ఉదయం 10 గంటల నుండి మద్యా హ్నం 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించ బడుతున్నదనే విషయా న్ని ప్రజలకు తెలియ జేయాలని, గ్రామ స్థా యిలో ప్రచారం చేయాల ని జిల్లా కలెక్టరు తెలిపా రు. మండల కార్యాలయంలో అందజేసిన ప్రతి ధరఖాస్తుపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని, తీసుకున్న చర్యలను సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. కావున అచ్చట కూడా ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకొనవ చ్చునన్నారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో పరిష్కారం కాని సమస్య లను మాత్రమే జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ లో సమర్పించాలని సూచిం చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చి న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అందు కుగాను వచ్చిన ప్రతీ అర్జీని అవగాహన చేసుకోవడం, అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం, సమస్య సంబంధిత శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజేయడం, అందుకు గల కారణాల ను వివరించడం, తదు పరి కార్యాచరణ పై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి అంశా లపై అవగాహన పెంపొందించాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించా రు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన పై అవగాహన సదస్సు




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ( ఐ జే ఎం) సంయుక్త ఆధ్వర్యంలో “మానవ అక్రమ రవాణా మరియు వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలన” పై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు మాట్లాడుతూ అనేక మంది అక్రమ రవాణా మరియు వెట్టిచాకిరీకి గురవుతున్నారని అన్నారు. ఈ బాధితులను కాపాడేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు తీసుకోవలసిన చర్యలు ఏమిటి, అటువంటి బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయ సేవల గురించి వివరించారు. నల్సా వారి “అక్రమ రవాణా బాధితులు మరియు వాణిజ్య పరమైన లైంగిక దోపిడీ బాధితుల పథకం, 2015” ద్వారా అందిస్తున్న సేవల గురించి తెలిపారు. జిల్లాలో మానవ అక్రమ రవాణా మరియు వెట్టిచాకిరీ వ్యవస్థ బాధితులను కాపాడేందుకు పనిచేస్తున్న వారికి ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు మరియు నల్సా 15100 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు ఐ.జె.ఎం. ప్రోగ్రాం పార్ట్నర్ ఎం. జేసుదాస్ మాట్లాడుతూ ప్రజలు వెట్టిచాకిరీ వ్యవస్థకి, అక్రమ రవాణాకి ఏ విధంగా బాధితులు అవుతున్నారని, ప్రమాదకర పరిస్థితులలో, హానికారక ప్రదేశాలలో వీరితో బలవంతంగా పని చేయిస్తుంటారని వివరించారు. వీరిని కాపాడేందుకు పని చేసే బృందాలు చాలా అప్రమత్తంగా ఉండాలని ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.జె.ఎం. సభ్యులు రెవెన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్, లేబర్ డిపార్ట్మెంట్, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వివిధ ఎన్.జి.ఓ. సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామాజిక సేవలు ప్రశంసనీయం

### చైర్మన్ ఐవి రోహిత్

ప్రజా భూమి ప్రతినిధిశంఖవరం



అన్నవరం సత్యదేవుని ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల చేస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ అన్నారు. ఈ మేరకు సోమవారం సత్యదేవా జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని, విద్యార్థులు తాము సేకరించిన 10 వేలు విరాలాన్ని కొండపైకి వచ్చి దీనికి సంబంధించిన చెక్కును దేవస్థానం చైర్మన్ ఈఓ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫన్డండ్ కి పంపించారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు విద్యార్థులను అభినందించారు.

ప్రజాభూమి



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల మహోత్సవం

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం వాసవి క్లబ్ వారి కార్తీకమాస వనభోజనాలను పురస్కరించుకొని వెలుగొండ ప్రాజెక్ట్ శ్రీశ్రీశ్రీ ముద్ధసానమ్మ అమ్మవారి దేవస్థానం గండి నందు కార్తీకమాసం వన భోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా 1000 మంది వాసవి క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ మార్కాపురం ప్రెసిడెంట్ గార్లపాటి రామకృష్ణారావు , గౌరవ అధ్యక్షులు సముద్రాల రమేష్ కుమార్ , సెక్రటరీ బచ్చు ప్రభాకర్ పాదర్తి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### అనంత అభివృద్ధి ఎమ్మెల్యే దగ్గుపాటితోనే..

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పీ. ఎల్.ఎన్ మూర్తి

ప్రజా భూమి, అనంతపురము



రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తోనే సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి తెలిపారు. అనంతపురంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో తనకు బాధ్యతగా వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి అప్పగించినందుకు కృతజ్ఞతతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను సన్మానించారు. తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కచ్చితంగా గుర్తింపు వస్తుందన్నారు. మన అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సహకారంతో ప్రతీ కార్యకర్త పార్టీలో ఉన్నత స్థానాలకు చేరుతారన్నారు. అనంతపురం అభివృద్ధి సైతం ఎమ్మెల్యేతోనే సాధ్యమవుతుందన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి అప్పగించినందుకు బాధ్యతగా ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా వాల్మీకి ప్రజలకు రుణాలను మంజూరు చేయించి ఆర్థిక తోడ్పాటున అందించడానికి కృషి చేస్తానన్నారు. మన తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపిక అయినందుకు ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పి.ఎల్ ఎన్ మూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవీ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నకు, పీ.ఎల్.ఎన్.మూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి, ఈడిగా శ్రీనివాసులు,బెస్త చరణ్,బాబు, హేమంత్, అబ్దుల్,కుమార్, నూరుల్లా, షఫీ, అజయ్, వినయ్, బాబా,మస్తాన్,గౌస్, శంకర్,బోయ చరణ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి లో దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సోమవారం విలేకరుల నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్ కుమార్ వేదమంత్రాలు నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. పాత్రికేయుల ప్రత్యేక పూజలు అనంతరం ప్రజాప్రతినిధులు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతిని మాట్లాడుతూ, లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందజేస్తామన్నారు. లేపాక్షిలో ప్రెస్ క్లబ్ నిర్మాణం అందరికీ హర్షనీయమన్నారు. పలు రోజుల పాత్రికేయుల కల నెరవేరుతున్నందుకు అందరికీ ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన సహాయ, సహకారాలను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ అంజనరెడ్డి, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, నాయకులు మారుతి ప్రసాద్, చలపతి, లక్ష్మీనారాయణ రెడ్డి, సద్రుద్దీన్ ఖాన్, శ్రీరాములు ,సదాశివరెడ్డి, లేపాక్షి నారాయణస్వామి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన నాయకులకు అతిథులకు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి - ఆర్జేడి రవి

ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థుల అలవాట్లుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి సన్మార్గంలో నడిచే విధంగా చూడాలని ఆర్జేడి, ఉర్దూ కళాశాల ప్రిన్సిపాల్ రవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రతి రోజూ కళాశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. కళాశాలలో చెప్పిన పాఠాలపై కూడ అప్పుడప్పుడు విద్యార్థులను అడగడంతో పాటు నోటు పుస్తకాలను తల్లిదండ్రులు తనీఖీ చేయాలని కోరారు. విద్యార్థుల చదువు పట్ల అధ్యాపకులకు ఎంత బాధ్యత ఉందో అంతకంటే ఎక్కువగా తల్లిదండ్రులు కూడ బాధ్యత తీసుకోవాలని కోరారు. అప్పుడప్పుడూ కళాశాలకు వచ్చి విద్యార్థుల నడవడికపై అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. మంచి బుద్ధులను కూడ నేర్పించాలని కోరారు. తెల్లవారుజామునే విద్యార్థులను లేపి చదువుకొనే లాగ చర్యలు తీసుకోవాలని కోరారు. అధ్యాపకులు కూడ పరీక్ష సమయంలో విద్యార్థులకు సరైన సూచనలను, సలహాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. టివిలకు ఎక్కువ సమయం కేటాయించకుండా దూరంగా ఉంచాలని కోరారు. సెల్‌ఫోన్ లు చూసి చాల మంది విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోంటున్నారని వాటిని ఉపయోగించకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు భాస్కర్ నాయక్, ఫైరోజ్, షఫిలతో అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు. పట్టణ ఎస్ఐ సైదుబాబు

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం, మహిళలపై జరుగుతున్న నేరాల గురించి యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సైదుబాబు.. రామ్మోహన్ రావు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మార్కాపురం 2 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరిగే సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. యువత ముఖ్యంగా విద్యార్థి దశలో తెలిసి తెలియని వయస్సులో డ్రగ్స్ అలవాటు చేసుకుని వారి ఆరోగ్యాన్ని తద్వారా కుటుంబ సమస్యలతో చేజేతులారా పాడు చేసుకోవడం మంచిది కాదని తెలియజేశారు.వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ మాదాసు సైదుబాబు సైబర్ క్రైమ్ గురించి వాటి బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తుల గురించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పేర్కొన్నారు..

కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన అనేక మంది మంచి ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని వారు విద్యార్థి దశ నుంచి మంచి ప్రవర్తనతో మెలిగారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన లక్ష్యాలతో ఎటువంటి చెడు ప్రవర్తన లేకుండా సన్మార్గంలో నడవాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చేలా సమాజంలో మెలగాలని తెలియజేశారు. ప్రతి వారితో సోదర సోదరీ భావనతో ఉండాలని ఎదుటివారిని తమ సోదరి సోదరులుగా భావించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని పేర్కొన్నారు.. కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంమండలశాఖఅధ్యక్షులు పి అల్లూరి రెడ్డి, అధ్యక్షతన యు టి ఎఫ్.ప్రాంతీయ కార్యాలయం, నందు జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి మాట్లాడుతూ మన ఉద్యమ నేతలు దాచురి రామిరెడ్డి అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, చెన్నుపాటి లక్ష్మయ్య త్యాగాల ఫలితంగా ఈరోజు ఉపాధ్యాయులు ఎన్నో రాయితీలు పొందుతూ ఉత్తమ జీవితాన్ని గడుపుతున్నారని వారి సేవలను ఎప్పుడూ మరువలేమని అన్నారు. జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులు అయినా పి.ప్రభాకర్ మాట్లాడుతూ 117G.O వలన ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యమైనదని , దీనిని రద్దు చేయాలని , బదిలీలు, ప్రమోషన్ నిర్వహించాలని, ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం డివిజన్ సిపిఎస్ కన్వీనర్ వినుకొండ రాజేష్ మాట్లాడుతూసి పి.ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు తదనంతరం మార్కాపురం మండల ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు సంవత్సర నివేదికను అలాగే కోశాధికారి రామకృష్ణ ఆర్థిక నివేదికను సమర్పించారుఈ కార్యక్రమంలోనూతనమార్కాపురం మండల కార్యవర్గ కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారులు: జి గురుస్వామి, కె నాగరాజు, వై సుబ్బారెడ్డి గౌరవాధ్యక్షులు:పి అల్లూరిరెడ్డి అధ్యక్షులు పి జయరామిరెడ్డి, పెద్ద సహాధ్యక్షులు. ఎస్.కె మునీర్ భాష, సహాధ్యక్షురాలు పి రమాదేవి, ఎస్ జి టి., ఎస్ జి టి రాయవరం ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి:వి రాజేష్, ఎస్ జి టి రాయవరం (జనరల్) కోశాధికారి జి.రామకృష్ణ, ఎస్ జి టి , నాయుడుపాలెం (జనరల్) మహిళా కార్యదర్శి:కె. విశ్వ జ్యోతి సిబిఎస్ క్యాలెండర్ కన్వీనర్ ఏ పాండురంగస్వామి మండలంలో ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురుఅభినందించారు.

## మీకోసం భవనానికి భూమి పూజ చేసిన సబ్ కలెక్టర్ త్రివినాగ్, ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న మీకోసం భవనానికి సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ తో కలిసి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి భూమి పూజ చేశారు. సమావేశాల అవసరాల నిమిత్తం 55 లక్షల ఎంపీ నిధులతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ తెలిపారు. జిల్లా స్థాయి సమావేశాలునిర్వహించుకునేందుకు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సీఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

- రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.
- కళ్యాణదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్.డి.టి ఎకాలజీ సెంటర్ లో సోమవారం సదరు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పాల్గొన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.అర్జీలను స్వీకరించే కార్యక్రమానికి డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో వసంత బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, డిపిఓ నాగరాజు నాయుడు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 662 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, ఆన్లైన్లో ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై డిఆర్ఓ ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేద కుటుంబాల ప్రజలు, రైతులు అనంతపురం వరకు రావడానికి కష్టం అవుతుందని, ఈ కార్యక్రమం ద్వారా వారి వద్దకే జిల్లా యంత్రంగాన్ని తీసుకొచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అనంతపురం, గుంతకల్లు రెవెన్యూ డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇప్పుడు కళ్యాణదుర్గం డివిజన్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతివారం 400 దాకా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు వస్తున్నాయని, వాటిలో సిస్టమిక్ సమస్యలు ఉన్నాయని, కొన్ని ఆక్రమణల సమస్యలు ఉన్నాయని, ఇందులో తహసిల్దార్, ఎస్హెచ్ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) ఫర్మ్ ద యాక్ట్ చేయాలని, ఆన్లైన్లో పేర్లు మార్చడం, లాంటి సమస్యలు ఉన్నాయని, ఇలాంటి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రెవెన్యూ శాఖ సిసిఎల్ఏ అధికారులు కఠినమైన సూచనలను కలెక్టర్లకు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవోల మీద బాధ్యతలు పెట్టడం జరిగిందని, రెవెన్యూ సమస్యలు ఎక్కువ వస్తున్నాయి కాబట్టి వాటిని పరిష్కారం చేయాలన్నారు. లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ కావాలి, ఆన్లైన్లో పేర్లు ఎలా లెక్కిస్తారు, మ్యుటేషన్, తదితర అంశాలపై ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు అధికారులకు టెక్నికల్ సమస్యలపై 'అనంత అభ్యాసం' పేరుతో ప్రతి శనివారం 2 గంటల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కింద బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞకు సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ప్రజా వేదిక కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, స్థానిక రెవిన్యూ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ. 50 వేలు అందజేసిన వైకాపా కన్వీనర్

ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సోమవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నారాయణస్వామి 50వేల రూపాయలు పాత్రికేయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో ప్రెస్ క్లబ్ నిర్మాణం చేపట్టడం అందరికీ ఆనందదాయకమన్నారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతు సాయంగా 50వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. అవసరమైతే మరి కొంత నిధులను కూడా తమకూరుస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 50వేల రూపాయల నగదును ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, చలపతి, శ్రీనివాసులు, లేపాక్షి మండల పాత్రికేయులు ఉన్నారు.



## పాపనాశేశ్వర స్వామికి కార్తీక మాస పూజలు

### వీరభద్రాలయంలో క్రిక్కిరిసిన భక్తులు

ప్రజా భూమి, లేపాక్షి



ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన పాపనాశేశ్వర స్వామికి కార్తీకమాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీ నరసింహ శర్మ ,శ్రీనివాస్ కుమారులు ఉదయం దుర్గాదేవి, వీరభద్ర స్వామి, పాపనాశశ్వర స్వామి, రఘునాథ స్వాములకు అభిషేకార్చన నిర్వహించారు. అనంతరం స్వామివార్లను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి ,వీరభద్ర స్వామి, పాపనాశేశ్వర స్వాములకు విశేష పూజలు నిర్వహించారు .ఈ పూజా కార్యక్రమంలో ఆంధ్ర ,కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాము లతోపాటు పలువురు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆధునిక మార్పులకు అనుగుణంగా బోధన

ప్రజాభూమి, రామచంద్రపురం




ఆధునిక మార్పులకు అనుగుణంగా విద్యా బోధన ఉండాలని జె.న్. టి. యూనివర్శిటి అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యస్. కృష్ణయ్య అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల మరియు జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం – అనంతపురం సంయుక్తంగా ఐదు రోజుల పాటు నిర్వహించుచున్న అధ్యాపక డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.న్. టి. యూనివర్శిటి అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యస్. కృష్ణయ్య మరియు గౌరవ అతిథిగా స్విమ్స్ ఫార్మాకాలజీ విభాగాధిపతి డాక్టర్. కె. ఉమా మహేశ్వర రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అధ్యాపకులంతా నైపుణ్యంతో కూడిన విద్యపై దృష్టి సారించాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ కళాశాలల ఆధ్యాపకులు తమ నైపురిక్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని తెలిపారుఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ "డిజిటల్ ఫార్మసీ పెరుగుదల – విద్య %ఽ% పేషెంట్ కేర్ ను మార్చడం" అనే అంశం పై వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులకు నేటి నుండి ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తామని, ఈ ప్రోగ్రాం నిర్వహించుటకు తమ కళాశాలను ఎంచుకొని గ్రాంట్ విడుదల చేసినందుకు జె.న్.టి. యునివర్శిటి అనంతపురం అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి వివిధ కణశాలల నుండి అధ్యాపకులు, కణశాల ట్రైన్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ప్రోగ్రాం కో– ఆర్డినేటర్ జ్యోతి బసిని, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రాక్ష-గవ్వల అలంకరణలో శ్రీ శ్యామలాంబ సమేతమల్లేశ్వర స్వామి..!

ప్రజా భూమి,చంద్రగిరి:




చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డులో గలశ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగాఉదయం నాలుగు గంటలకు శివునికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరంరుద్రాక్షలతో స్వామివారిని అలంకరించి సువాసన గోలిపేపుష్పాలతో అలంకరించి ధూప ,దీప , నైవేద్య , కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు గావించిరి.సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారికిఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఆర్. శివకుమార్ శర్మసుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసిస్వామివారిని గవ్వలతో అలంకరణనిర్వహించి పుష్పాలతోఅలంకరించి భక్తులకు దర్శనఏర్పాట్లుచేశారు. అనంతరంఆలయ ఆవరణంలోభక్తులు దీపాలంకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉభయ దారులుగా పాల్గొన్న వారికి , భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణా రెడ్డితీర్థప్రసాదాలువితరణ చేశారు.

# భాకరాపేట కనుమ రహదారిలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీ.!
## ప్రమాద ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..




ప్రజాభూమి,చంద్రగిరి:

భాకరాపేట కనుమ రహదారిలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ప్రమాద ఘటన తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని క్షతగాత్రులను నారావారిపల్లి సామాజిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. నారావారిపల్లికి చేరుకుని క్షతగాత్రులనుపరామర్శించారు. అనంతరం వారికి అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీసి , మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించాల్సిందిగా వైద్యులను ఆదేశించారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.

# అన్నాభిషేకం-పుష్పాలుఅలంకరణలో శ్రీ భ్రమరాంబికమల్లికార్జున స్వామి..!


ప్రజా భూమి,చంద్రగిరి:




తుమ్మలగుంటపరిధిలోని టిటిడి కాలనీ, లక్ష్మీ శ్రీనివాస నగర్,ఎస్వీ డైరీ ఫామ్ఎదురుగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయంలోకార్తిక సోమవారాలలో భాగంగా రనాల్గవ సోమవారం స్వామివారికి భక్తుల చేత స్వయంగా అభిషేకంనిర్వహించి, అనంతరంఆలయ అర్చకులు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకము నిర్వహించి , అన్నాభిషేకము మరియు వివిధ రకాలైన స్వీట్స్ తో అలంకరణతో శింగారించిధూప,దీప,నైవేద్య కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శనఏర్పాట్లుగావించిరి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామివారిని దర్శించు కొని మ్రొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం స్వామివారికి అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలతోఅలంకరించి భక్తులకు దర్శనం భాగ్యంకల్పించారు. భక్తులకు ఆలయ ధర్మకర్త చెంగారెడ్డి, ఉమాపతిరెడ్డి,ఉదయ్ కుమార్ రెడ్డి .ఉమా మహేశ్వరరావు, బాలయ్య ,సుబ్బారావు ,ఆలయ మేనేజర్ లీలా ప్రకాష్, ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి ,ధర్మేంద్రస్వామి ,వంశీ స్వామిభక్తులకు తీర్థప్రసాదాలువితరణ గావించిరి. ఈ ఆలయమునందు శ్రీశైలంతరహాలో స్పర్శ దర్శనం చేసుకోవచ్చని ఆలయధర్మకర్తలు తెలిపారు.

# కోడిపందేల స్థావరాలపై పోలీసుల దాడులు.
## ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

ప్రజాభూమి, రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం లోని యాగప్ప రెడ్డి కండ్రిగ అటవీ ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారు పక్క సమాచారం మేరకు రామచంద్రపురం మండల పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో తిరుచానూరు గ్రామానికి చెందిన మోతుపల్లి మోహన్ బాబు, చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు వేపంజేరి గ్రామానికి చెందిన మద్దాల సురేష్ అదుపులోనికి తీసుకున్నారు. ఈ దాడుల్లో 1480 రూపాయల నగదు, రెండు కోళ్లు, 16 ద్విచక్ర వాహనాలను స్టేషన్కు తరలించారు. మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత శ్రీ కోటిలింగేశ్వరాలయం మహాకుంభాభిషేకం

ఒకే గర్భాలయంలో 108 శివలింగాల ప్రతిష్ట






ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలో శ్రీశ్రీశ్రీ కామాక్షి దేవి సమేత కోటిలింగేశ్వరం స్వామివారి నూతన ఆలయ మహా కుంభాభిషేకం ఘనంగా జరిగింది. ఒకే గర్భాలయంలో 108 శివలింగాలు ప్రతిష్టించారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయలచెరువు కట్ట క్రింద వెలిసి ఉన్న పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, శ్రీ భవాని జలకంఠేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ కోటిలింగేశ్వరాలయం మహా కుంభాభిషేకం సోమవారం ఉదయం శుభలగ్నంలో వైభవంగా ఆగమ శాస్త్ర ప్రకారం శాశ్వతంగా నిర్వహించారు. ఈ కుంభాభిషేకానికి శనివారం నుండి ఆలయంలో 108 శివలింగాలకు సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం , ప్రత్యేక పూజలు రుద్ర హోమం, దేవి హోమం, ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, నిర్వహించారు. ఉదయం 9:15 నిమిషాల నుండి 9 గంటల 45 నిమిషాలు శుభ ముహూర్తమున మహా కుంభాభిషేకం వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామ స్మరణల మధ్య వైభవంగా జరిగింది. కార్తీక మాసం సోమవారం తో శ్రీ భవాని జలకంఠేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో ఈ యొక్క కుంభాభిషేకంలో పాల్గొన్నారు. ఒకే గర్భాలయంలో 108 శివలింగాలు ప్రతిష్టించడంతో భక్తులందరూ శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఐదు గంటల 30 నిమిషాలకు శివపార్వతుల కల్యాణం అంగవైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు తో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మహా కుంభాభిషేకం కార్యక్రమాలు తంజావూరు మణి దంపతులు మరియు కుటుంబ సభ్యులు నిర్వహించారు.

# చంద్రగిరి ప్రజలకు నెలలో ఒకరోజుఉచితదర్శనం కల్పించండి:ఎమ్మెల్యే
## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి చారిత్రక నేపథ్యం కలిగిన ప్రదేశమే కాక ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన ప్రదేశము. సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నారాయణవనంలో పద్మావతి అమ్మవారిని వివాహం చేసుకున్న అనంతరం పసుపు పారాణి పాదాలతో తిరుమలకు వెళ్లకూడదన్న నిబంధనతో చంద్రగిరికి సమీపంలోని పవిత్ర స్వర్ణ ముఖి నది ఒడ్డున తొండవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఆగస్తేశ్వర ఆశ్రమంలో ఆరు మాసాల పాటు ఉండినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. స్వామివారు తిరుమలకు వెళ్లకముందు చంద్రగిరి సమీపంలోని శ్రీనివాస మంగాపురంలో కొలువుదీరినట్లు పలు శాసనాలు వెల్లడించుటయే కాక భౌతిక సాక్ష్యంగా స్వామివారి పురాతన ఆలయం వెలసి ఉంది. శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి చంద్రగిరి శ్రీనివాస మంగాపురం మీదుగా శ్రీవారి మెట్టు మార్గాన తిరుమలకు వెళ్లినట్లు పురాణాలుచెబుతున్నాయి.చంద్రగిరి నిరాజధానిగా చేసుకొని పరిపాలించిన పలు విజయనగర రాజులు చంద్రగిరి నుంచేశ్రీవారి మెట్టు మార్గం ద్వారా తిరుమలకు వెళ్లి స్వామి వారిని పూజించి వచ్చేవారు. ఆంధ్రభోజుడు గా పేరు గాంచిన శ్రీకృష్ణదేవరాయలు వారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నైవేద్యం సమర్పిస్తే కానీ తాను ఆహారం ముట్టే వారు కాదని, దానికి గుర్తులుగా చంద్రగిరి కోట నుంచి తిరుమల వరకు కొన్నిచోట్ల గంటా మండపాలు ఏర్పాటు చేశారు. వాటికి సజీవ సాక్షాలుగా శిథిలావస్థలో ఉన్న గంట మండపాలు ఇప్పటికీ గోచరిస్తున్నాయి. శ్రీకృష్ణదేవరాయలు ఏడుసార్లు చంద్రగిరి మార్గంలో తిరుమలకు వెళ్లి స్వామివారికి పలు కానుకలు సమర్పించి దర్శించుకున్నట్లు టిటిడిలో శాసనాలు కూడా చెబుతున్నాయి. శ్రీవారి మెట్టు మార్గం సమీపంలో స్వామివారి సేవకు అనుబంధంగా ఏర్పాటు చేసిన కట్టు బావి ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉంది. ఎన్నో తరాల నుంచి చంద్రగిరి చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలు స్వామి వారి సేవలో పాల్గొన్నారని అనటానికి నిదర్శ నంగా పలు గ్రామాలకు స్వామివారికి సంబంధించిన పేర్లు ఉన్నాయి. స్వామి వారి హుండీల వద్ద కాపలాగా ఉండేవారు అనటానికి ఇప్పటికి చంద్రగిరి సమీపంలోని కొప్పుటరవారి పల్లి, స్వామి వారి సేవలో పలువురు పాల్గొని సేవలు అందించటం, స్వామివారి సేవలలో ఇప్పటికి కూడా వాహనాలను మోస్తూ ఉన్నారు. దీంతో వారి గ్రామానికి పెరుమాళ్ పల్లెని, ఈ విధంగా కొన్ని గ్రామాలకు స్వామివారికి అనుబంధమైన పేర్లు ఉన్నాయి. చంద్రగిరి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎప్పటినుంచో శ్రీ వారి మెట్టు దారిలో తిరుమలకు చేరుకొని స్వామి వారిని పూజించటం, వ్యాపారాలు చేసుకుని రావటం జరుగుతూ ఉంది. అంతేకాకుండా తిరుమలలోని ఆలయం ముందు భాగం, వరాహ స్వామి ఆలయం, స్వామి వారి పుష్కరిణి, ఆల్వార్ తోట, ఆల్వారు చెరువు ఇవి అన్నియు కూడా చంద్రగిరి రెవిన్యూ కు సంబంధించిన ప్రాంతాలుగా పలు పురాతన రికార్డులు, బ్రిటిష్ కాలం నాటి డాక్యుమెంట్లు తెలియపరుస్తున్నాయి. రాజుల పాలనలో కూడా పూర్తిగా తిరుమల చంద్రగిరి కి చెందినదిగానే గుర్తింపబడి ఉంది. కొన్ని దశాబ్దాలకు ముందు తిరుపతిని కేంద్రంగా చేసుకొని తిరుమలకు బస్సు సౌకర్యం కల్పించారు. సౌకర్యం లేని పురాత కాలం నుంచి కూడా చంద్రగిరి కి తిరుమల శ్రీవారికి ఎంతో అనుబంధం ఉండేది. చంద్రగిరి శ్రీవారి మెట్టు మార్గం ద్వారా స్వామివారికి నైవేద్యం కొరకు పాలు, పెరుగు, నిత్యవసర సరుకులు అంతేకాకుండా అవసరమైన వస్తువులు కూడా వెళ్లేవి. ఈ విషయం పురాణాలు కూడా తెలుపుతున్నాయి. వీటిని అన్నింటిని దృష్టిలో ఉంచుకొని తిరుపతి ప్రజలను స్థానికులుగా గుర్తిస్తూ ఏ విధముగా స్వామివారి దర్శనం ఏర్పాటు చేయటానికి నిర్ణయించారో, అదే విధంగా చంద్రగిరి ప్రజలను కూడా స్వామివారితో ఉన్న అనుబంధం దృష్ట్యా స్థానికులుగా గుర్తిస్తూ నెలలో ఒకరోజు దర్శన భాగ్యం కల్పించగలరని కోరి ప్రార్థిస్తున్నాను.

# గిరీష్ కు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభినందనలు..!
## -ఐపీఎల్ తప్పకుండా స్థానం దక్కాలని ఆశాభావం
## -గిరీష్ ను గ్రామీణ యువతకు ఆదర్శంగా తీసుకోవాలి



ప్రజా భూమి,చంద్రగిరి

క్రికెట్ రంగంలో ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం పాటకు ఏపీ నుంచి ఎంపికైన 11 మందిలో చంద్రగిరి నియోజక వర్గం రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీకి చెందిన యెద్దల గిరీష్ కుమార్ రెడ్డి ఎంపిక కావడం పట్ల తుడా మాజీ ఛైర్మన్, వైసీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. గిరీష్ కుమార్ రెడ్డిని గ్రామీణ ప్రాంత యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గిరీష్ కుమార్ రెడ్డి మారు మూల గ్రామంలో పుట్టి ఉన్నత చదువులతో పాటు క్రికెట్ మీద ఆసక్తి పెంచుకుని ప్రతి ఒక అవకాశాన్ని అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎదగడం సంతోషంగా ఉందన్నారు. క్రికెట్ పోటీలలో స్కూల్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని ఫాస్ట్ బౌలర్ గా గుర్తింపు తెచ్చుకోవడం, జూలై మాసంలో జరిగిన ఏపీపీఎల్ టోర్నీలో నాలుగు మ్యాచ్ లలో 9 వికెట్లు తీసి రాణించడం, తాజాగా ఐపీఎల్ వేలంకు ఎంపిక కావడం అతని ప్రతిభకు నిదర్శనమన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థిని ఇబ్బందులు పాలు చేసిన కఠిన చర్యలు.

## కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధించడం చేయరాదు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్ప డితే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కళాశాల యాజమాన్యాలను హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని కళాశాలలకు యూఓ నోట్ ను కూడా పంపింపించామన్నారు. జిల్లాలోని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు చెల్లించాలని ఒత్తిళ్లు తెస్తున్నట్లు, తరగతులకు హాజరు కానీయకుండా, హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా పరీక్షలకు హాజరయ్యేందుకు ఆటంకం కల్గిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అందుకునే విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ను కళాశాలలకు నేరుగా విడుదల చేస్తామని, పాత బకాయిలు కూడా క్రమంగా చెల్లించబడతాయని స్పష్టంగా ప్రకటించిందన్నారు .ఇప్పటికే ఈ విషయాన్ని కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతపు ఫీజు వసూళ్లకు పాల్పడినా, హాల్ టికెట్లను ఇవ్వకుండా విద్యార్థుల పరీక్షలకు హాజరు కానీయకుండా ఆటంకం కలిగించినా సంబంధిత విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు

# శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివనామస్మరణతో మారుమోగింది

## ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి సుబ్రమణ్య శివచార్య

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక న్యూ పోర్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివోహం శంభో శంకర హర హర మహాదేవ అని నామస్మరణతో ఆలయం మార్మోగిందిఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ కార్తీక సోమవారం కావడంతో శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దర్శించి అభిషేకాలు నిర్వహించారని తెలియజేశారు

## వీరశైవ లింగాయత్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం




ప్రజాభూమి పులివెందుల

కార్తీక మాసం సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి దేవస్థాన సన్నిధి యందు శ్రీ వీరశైవ లింగాయతి సంఘ ఆధ్వర్యంలో ఈరోజు వనభోజన మహోత్స వ కార్యక్రమం ఘనంగా జరిగినది. ముందుగా శ్రీ రంగనాథ స్వామి కి పూజా కార్యక్రమములు, అభి షేకము పూజారి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో జరుపబడినది, తర్వాత అంగడి నాగేంద్ర ఆధ్వ ర్యంలో పిల్లలకు మహిళలకు ఆటలపోటీలు, మ్యూజికల్ చైర్స్, పెద్దవారికి త్రో బాల్ నిర్వహించ డం జరిగినది ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది తర్వాత విచ్చేసిన భక్త జనాదులు అందరికీ వనభోజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సుంకర వీరయ్య,చాట్ల వీరభద్ర య్య,అంగడి నాగేంద్ర,గడ్డం కైలాసం, చట్టా చంద్ర శేఖర్, సుంకర కార్తీక్ పన్నీరు సుధాకర్,అంగడి రాజేంద్ర, చాట్ల రవిశంకర్, సుంకర వీరశేఖర్, రంగసముద్రం నటరాజ్, మంచిరెడ్డి ధని, విరూపాక్షి చంద్రశేఖర్,చాట్లశశి భూషణ్,మల్లికార్జున,విజయ్, శిరిగిరి కిషోర్,చట్టా సురేంద్ర, విరూపాక్షి ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 218వ జయంతి వేడుకలు - వికలాంగులకు అన్నదానం



ప్రజాభూమి, పులివెందుల

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గ డ గ డ లా డి ం చి, స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరిలూదిన తొలి స్వాతంత్ర సమర యోధుడు, రెడ్డిజాతి ముద్దు బిడ్డ శ్రీఉయ్యాల వాడ నరసింహారెడ్డి గారి 218వ జయంతి సందర్భంగా, పులివెందుల పట్టణం లోని ముద్దనూరు రోడ్డు నాలుగు రోడ్ల కూడలిలో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి జయంతి వేడుకలను రెడ్డి కమ్యూనిటీ డెవ లప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, మాజీ డైరెక్టర్ గంగాధర, మాజీ చైర్మన్ చిన్నప్ప, కోడి రమణ, మాజీ చైర్మన్ రసూల్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలా డించి న ఏకైక వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అన్నారు. అనంతరం పట్టణంలోని అంధుల ఆశ్రమంలో వారు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వంతు నాగేశ్వర్ రెడ్డి, కల్లూరు నిరంజన్ రెడ్డి, గంగిరెడ్డి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి అండగా ఉంటాం: బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల:

కాశినాయన మండలం లోని చిన్నాయపల్లె కు చెందిన గుర్రాల శ్రీనివాసులు రెడ్డి,భార్య అరుణ,పవిత్ర లు రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి పార్థివ దేహాలను సందర్శించి నివాళులర్పించారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మరణించడం బాధాకరమన్నారు. మృతుడి కుమారుడికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా భవిష్యత్తులో మృతుని కుమారునికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రొద్దుతిరుగుడు పంట ఫ్లవరింగ్ (పూత)తో కళ కల

ప్రజాభూమి,ముద్దనూరు

ముద్దనూరు మండల పరిధిలోని అరవేటిపల్లె గ్రామంలో సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు, పూతలతో కళకళలాడుతుందని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. అనంతరం మొక్కజొన్న, పెసర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఉచితంగా అందించిన యన్.డి.యస్. ఎచ్.1012 రకం ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించి పంట సాగు వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ రకం ప్రొద్దుతిరుగుడు చాలా వరకు పంట బాగా ఉంది అని రైతులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు .మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంది అని రైతులు వ్యవసాయ అధికారికి వివరించారు. వాతావరణం అనుకూలిస్తే మంచి దిగుబడి వచ్చి మంచి ఆదాయం వస్తుంది అని తెలిపారు. తదుపరి రైతు తాటి బాల వర్ధయ్య సాగు చేసిన పెసర పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలిపారు. పంట పొలములో అక్కడక్కడ పల్లాకు తెగులు ఆశించిన మొక్కలను గమనించి అటువంటి వాటిని ఏరివేసి కాల్చివేయాలి అని తెలిపారు. అలాగే పొలములో ఉంచితే పంట మొత్తం ఆశించి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది అని తెలిపారు. తదుపరి కూనపులి.రామాంజనేయులు సాగు చేసిన మొక్క జొన్న పంటను పరిశీలించి మొవ్వ పురుగు రాకుండా ముందస్తు చర్యలు పాటించాలని తెలిపారు.రైతులు అవసరం మేరకే పురుగు మందులు వాడుకోవాలని సూచించారు.రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలను పండించాలని తెలిపారుఇందులో భాగంగా పుష్పావతి సొంత పొలము లో ద్రవ జీవామృతంను ప్రయోగాత్మకంగా తయారు చేసే విధానాన్ని వ్యవసాయ అధికారి పరిశీలించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొంది మంచి ఆదాయం పొందవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వి.హెచ్.ఏ.టి.ప్రశాంత్ కుమార్, యమ్.పి.టి.సి.మెంబర్ వెంకట సుబ్బయ్య మరియు గ్రామ రైతులు టి.బాల వర్ధయ్య,రామాంజనేయులు, సర్వేయర్ ఉపేంద్ర,ప్రకృతి వ్యవసాయ విభాగపు సిబ్బంది రామ సుధ,నూజహతు,పుష్ప,మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే వైకాపాలక్ష్యమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను



సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి రంగనాథ స్వామి, తూర్పు ఆంజనేయ స్వామి, పరమట ఆంజనేయస్వామి గుడి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైంద న్నారు. ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి లాంటి పథకాలను కూటమి ప్రభుత్వం పక్కనపెట్టిందన్నారు.

## శివనామ స్మరణతో భక్తులతో పోటెత్తిన శివాలయాలు

ప్రజాభూమి, పులివెందుల



కార్తీకమాసం పురస్కరించుకుని శివనామస్మరణతో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామున నుంచి శివయ్య దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ క్రమములో పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర ఆలయం, మండల పరిధిలోని కోన గవేశ్వర స్వామి ఆలయం, గుండాలయ్య కోన పంచలింగాల కోన, అలాగే కణంపల్లి సమీపంలోని శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం, వేముల మండలం నల్లచెరువుపల్లి సమీపాన మోహనగిరిపై వెలసిన భైర క్షేత్రం, లింగాల మండలం పార్నపల్లి సమీపంలోని కోన మల్లేశ్వరాలయం,వేంపల్లి పంచా యతీ పరిధిలోని గవి మల్లేశ్వరాలయం,సింహాద్రిపు రం మండలం రావుల కొలను పంచాయితీ పరిధి లోని శ్రీ భాను కోట సోమేశ్వర స్వామి క్షేత్రం,తొండూ రు మండల పరిధిలోని కన్యకచెలిమి, దేవరకోన, చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలిసిన శివాలయాల్లో భక్తుల జన సందోహం ఎక్కువగా కనిపించింది. మహిళలు తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆచరించి దేవాలయాలలో కార్తీక దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో శివపార్వ తులను వేడుకొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అన్ని శివాలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమా లు నిర్వహించారు

## మోపూరి భైరవేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి కుటుంబ సభ్యులు

### బండలాగుడుపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ




ప్రజాభూమి, పులివెందుల(వేముల)

కార్తీక మాస ఉత్స వాలను పురస్కరిం చుకొని, పులివెందుల నియోజకవర్గం వేముల మండలం, కొండ్రెడ్డి పల్లె గ్రామంలో వెలసిన శ్రీ మోపూరి భైరవే శ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్వామివారినిదర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు కుటుంబ సభ్యులతో పూజారి చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడు తూ శ్రీ మోపురి భైరవేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి, రైతుల సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి లు ఆయనకు ఘన స్వాగతం పలికి దుశ్యాలతో పూలహారాలతో సత్కరించారు. అనంతరం భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని వారికి తెలియజేశారు. అనంతరం ఆయన బండలాగుడు పోటీలను ప్రారం భించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూమి ఆక్రమణ పై తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

### వైసిపి ప్రభుత్వం లోనే పేదల భూములు ఆక్రమణకు గురయ్యాయి

### ఆక్రమణకు గురైన భూమిని ప్రభుత్వం సాధనం చేసుకుని పేదలకు పంచాలి టిడిపి నాయకులు డిమాండ్




ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలం పెన్నా పేరూరు, వెంకటాయపల్లి ఓబులేసు కోన వద్ద ఆక్ర మణకు గురైన వందలాది ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద లకు పంచాలని బాధితులతో కలిసి టిడిపి నాయకులు అధికారులకు డిమాండ్ చేశారు సోమవారం నాడు బాధిత కుటుంబాలతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు గతంలో అసైన్మెంట్ కమిటీ ద్వారా పేదలకు అందజేసిన భూమిని గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఆక్రమించుకొని పంటలు పండిస్తున్నారని 2013లో పేదలకు పట్టాలు ఇవ్వడంతోపాటు కొందరికి వన్ బి,అడంగల్,పాస్ పుస్తకాలు,మరియు రైతు భరోసా కొంతమందికి వస్తున్నాయి,కానీ సబ్ డివిజన్ కాలేదు ఎన్నిసార్లు రెవెన్యూ అధికారులకు,జిల్లా కలెక్టర్, మరియు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని బాధితులు వాపోయారు గత వైసీపీ ప్రభుత్వంలో దాదాపు 500 నుంచి 1000 ఎకరాలు మండల వ్యాప్తంగా అక్రమార్కుల కబ్జాలో ఉండిపోయిందని పేదలు భూమిని బాధిత కుటుంబాలకు పంచాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట టిడిపి నాయకులు నిరసన తెలిపారు తాసిల్దార్ రమణమ్మ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ గౌరీ గారికి వినతి పత్రం అందజేశారు,భూమి అక్రమణాలపై చర్యలు తీసుకోకపోతే సహించే ప్రసక్తే లేదని పేదలకు న్యాయం జరిగేందుకు ఎన్డీఏ కూటమి తరపున పోరాడుతామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వి రమణ, సిపిఐ నాయకులు కట్టా యానాదయ్య, ఒంటిమిట్ట జడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ షేక్ షఫీ పెద్ద ఎత్తున బాధిత మహిళలు పాల్గొన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శివప్రసాద్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

## ఘనంగా మాతృ వందన కార్యక్రమం : తల్లులకు పాద పూజ చేసిన బిడ్డలు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని పార్లపల్లె రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో చివరి కార్తీక సోమ వారం పురస్కరించుకొని మాతృ వందన కార్యక్ర మం సంస్కృత శ్లోకాలు వినిపిస్తూమాతృమూర్తుల రుణం తీర్చుకునే విధంగా గొప్ప కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు జి.వి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కడుపున పుట్టిన బిడ్డలచే తల్లులకు పాదాభిషేకం చేయించామని, ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిరాటంకంగా సాగిస్తున్నామన్నారు. అమ్మ అంటే ఆడుకునే బొమ్మ కాదు, నవ మాసాలు కడుపున పెంచిజన్మనిచ్చిన ప్రత్యక్ష దైవం అన్న విషయాన్ని విద్యార్థులు తమ మదిలో పదిలంగా దాచుకునే విధంగా మాతృ వందన కార్యక్రమం నిర్వహించామ న్నారు మాతృదేవోభవా అని నోటితో చెప్పడం కాదు, చేతల్లోనూ చూపించినప్పుడు ఆ అమ్మ కడుపున పుట్టిన బిడ్డలకు సార్థకత చేకూరుతుం దని,ఇలాంటి మాతృ వందన కార్యక్రమం వలన పిల్లల్లోమాతృమూర్తులపై మరింత మమకారం పెరుగుతుందని, ప్రత్యక్షదైవాలైన అమ్మలను ఆదరించాల్సిన అవశ్యకత ఎంతో ఉందన్న విషయం వారిలో పది కాలాల పాటు నిలిచిపోవా లన్నదే మా తాపత్రయమన్నారు. సమాజంలో ఆది గురువు అయిన అమ్మలను అన్ని వేళల్లో పూజిం చాలన్నదే మా సంకల్పమని పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు జి.వి రాజ్యలక్ష్మి వివరించారు. బడులంటే పుస్తకాల్లోని పాఠాలు చెప్పి చేతులు దులుపుకునే కేంద్రాలు కాదు... విద్యార్థులను అన్నింటా సంస్కారవంతులుగా తీర్చిదిద్దే ప్రధాన వేదికలు ఈ శ్రీ సరస్వతీ శిశు మందిరాలు అని కమిటీ సభ్యులు తెలిపారుఈ కార్యక్రమంలో 60 మంది పైగా మాతృ మూర్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు ఘన విజయాలు - చిత్రలేఖన, పెయింటింగ్ పోటీల్లో ప్రతిభ




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచి ఘన విజయాలు సొంతం చేసుకున్నట్లు కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 23న కడప బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిత్రలేఖన, పెయింటింగ్ పోటీలు పులివెందులలో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 23 పాఠశాలల నుంచి 952 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తమ పాఠశాలకు చెందిన పి.మిథునశ్రీ సీనియర్ విభాగం నందు ప్రథమ స్థానంలో నిలిచింది. జూనియర్ విభాగంలో ఏ.జేస్వంత్ ద్వితీయ స్థానం సాధించి తమ ప్రతిభను చూపారు. అలాగే ప్రిన్సీ, జస్మిత కన్సోలేషన్ బహుమతులు సాధించారు. వీరితో పాటు శన్ముగప్రియ, లస్యశ్రీ, పూర్ణిమ, బ్రహ్మిణి, షైని, సాహిత్య పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థుల పట్ల కరెస్పాండెంట్ అభినందించారు. డ్రాయింగ్ మాస్టర్ గణేష్ ని ప్రశంసించారు.

## ఆధార్ సేవలను సద్వినియోగించుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల

ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ సేవలను సద్విని యోగం చేసుకో వాలని మున్సిపల్ కమిష నర్ రాముడు ఒక ప్రకటనలో ప్రజలకు తెలియ జేశారు .రాష్ట్రంలో చాలామంది ప్రజలకు ఆధార్ కార్డులు బయోమెట్రిక్, డాక్యుమెంట్స్ పెండింగులో ఉండడం వలన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపా రు. ఈనెల 26,27 తేదీలలో వైఎస్ విఆర్ఎమ్ గర్ల్స్ జూనియర్ కళాశాల,పాత రవితేజ పాఠశాల లో, 28,29 తేదీలలో పట్టణంలో ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,శ్రీ మిట్ట మల్లే శ్వర స్వామి పాఠశాలలో ఏర్పాటు చేయనున్నఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ సేవలను కొన సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు - ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ మరియు సోషల్ మీడియా నేరాలపై అవగాహన సదస్సును విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ విభాగాధిపతి షఫీయుద్దీన్ మాట్లాడుతూ వివిధ రకాల సైబర్ నేరాల పై మరియు సోషల్ మీడియాను ఉపయోగించి ఏ విధంగా సైబర్ నేరగాళ్లు మనల్ని మోసం చేస్తున్నారో, కంప్యూటర్ ల్యాబ్ లో ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డాక్టర్ సతీష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నాగలక్ష్మి దేవి, అరవింద్, మాధవరావు, కేశమ్మ, శ్రావ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

## శ్రీ సంగమేశ్వర దేవస్థానం అతి ప్రాచీనమైంది - సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న తులసిరెడ్డి

ప్రజాభూమి, వీరపునాయునిపల్లె

పవిత్ర పాపాగ్ని, పావనీ నదుల సంగమ స్థానంలో వెలసిన అనిమెల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం అతి ప్రాచీనమైన దేవస్థానమని, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సంగమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం అతి పవిత్రమైందని, మహిమాన్వితమైందని స్కంద పురాణంలో చెప్పబడిందన్నారు. శివకేశువులకిద్దరికీ ప్రీతిపాత్రమైన మాసమన్నారు. ఇక్కడ అగస్త్య మహాముని లింగ ప్రతిష్ట చేశాడని ప్రతీతి అన్నారు. ఇటువంటి పవిత్ర దేవాలయాన్ని పరమ పవిత్రమైన కార్తీక సోమవారం దర్శించడం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ, దేవస్థానం మాజీ చైర్మన్ మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాభూమి



## వ్యాసరచన పోటీల్లో ఎస్.డి.జి ఎస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో శ్రీ సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకుని అన్ని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఎస్ డి జి ఎస్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాళ్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. మండల స్థాయి తెలుగు మాధ్యమంలో భీమశెట్టి ఝాన్సీ రాణి మొదటి సంవత్సరం విద్యార్థినికి, ఆంగ్ల మాధ్యమంలో బిబిఏ ద్వితీయ సంవత్సర విద్యార్థిని యఫ్. అలియా భానులకు బహుమతులు రావడం హర్షణీయమని కళాశాల యాజమాన్యం అభినందించింది.అలాగే సత్య సాయి జయంతి వేడుకల భాగంలో జిల్లా స్థాయి లో కూడా తెలుగు మాధ్యమంలో తృతీయ బహుమతి భీమశెట్టి ఝాన్సీరాణికి, ఆంగ్ల మాధ్యమంలో ద్వితీయ బహుమతి యఫ్. అలియా భానుకు రావడం ఎంతో గర్వకారణమన్నారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఎస్.వి.ఎస్ ప్రసాద్, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర కుమార్, ఎన్.ఎస్.ఎస్ రాజన్న, ఎన్.సి.సి.ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సత్తా చాటిన హిందూపురం విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం లోని డీఎస్ డిఏ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 24 25వ తేదీల్లో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల యస్.జి. ఎఫ్. కార్యదర్సులు మూరార్జీ యాదవ్, సుగుణా బాయి, పిడీలు పాల్గొన్నారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో కరాటే విభాగం నుంచి హిందూపురానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు శిక్షకులు తెలిపారు. కరాటే శిక్షకులు సెన్సేయి ఫైరోజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 15 మంది విద్యార్థులలో శోభన్,నేహా,బిందు శ్రీ, భావన, యాలిని ద్వితీయ స్థానాలను,జాయిద్, యాసిని,దేవ తృతీయ స్థానాలను సాధించారని తెలిపారు. ఈ పోటీలకు ఉసామా, హేమంత్, నరేష్ లు రెఫరీలుగా వ్యవహరించినట్లు కరాటే శిక్షకులు ఫైరోజ్ వివరించారు.

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
### -వివిధ విభాగాలను తనిఖీ చేసిన డెలిగేట్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల నుంచి వినతులను తీసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డెలిగేట్ చైర్మన్ బలరామిరెడ్డి సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చే ప్రజలకు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే సమస్య ఎవరి వద్ద ఉందో గుర్తించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకొనేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని బలరామిరెడ్డి తెలిపారు. అనంతరం ఆయన పైప్ లైన్ రోడ్డులో జరుగుతున్న రహదారి పనులను పరిశీలించారు. ఆయన వెంట పలువురు కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.

## ముదిగుబ్బ సీఐగా శివ రాముడు బాధ్యతలు

ప్రజాభూమి, ముదిగుబ్బ




ముదిగుబ్బ యుపిఎస్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సోమవారం శివ రాముడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ యతేంద్ర సెప్టెంబర్ లో తిరుపతి సీఐగా(రైల్వే) బదిలీ కాగా కూడేరులో విధులు నిర్వహిస్తున్న శివరాముడు బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ గతంలో నల్లమాడ పరిధిలో ఉండేదని తాను ఆసమయంలో నల్లమాడ ఇన్స్పెక్టర్గా పనిచేసిన అనుభవం ఉందని అప్పట్లో ఫ్యాక్షన్ కారణంగా ముదిగుబ్బ మండలమంతా క్షుణ్ణంగా తనకు తెలుసునన్నారు. ప్రస్తుతం ముదిగుబ్బ మండలంలో ఫ్యాక్షన్ లేకపోయినప్పటికీ ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే తన దృష్టికి తేవాలని అట్టి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

## కిటకిటలాడిన శివాలయాలు -లక్ష దీపోత్సవంతో ప్రత్యేక శోభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో పట్టణ, పరిసర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పట్టణంలోని త్యాగరాజ నగర్ లో వెలసిన ఉమా నర్మదేశ్వర శివాలయంలో మూలవిరాట్ ను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు, దంపతులు పెద్ద ఎత్తున తరలివచ్చి లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్షదీపోత్సవంతో ఆలయంలో నూతన శోభ సంతరించుకుంది. భక్తులు దీపాలను వెలిగించి కోరిన కోర్కెలు తీరాలని మొక్కుబడులు తీర్చుకున్నారు. మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. కాగా స్థానిక ఐదు లాంతర్ల సర్కిల్ లో ఉన్న శివాలయం, శ్రీకంఠాపురం శివాలయం, కోటలో వెలసిన దక్షిణామూర్తి దేవాలయం, మేళాపురం భవానీ శంకరాలయం తదితర శివాలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో జ్వాలాతోరణం పేరిట దీపోత్సవాలను నిర్వహించారు. ముఖ్యంగా పట్టణ సమీపంలోని బసవనపల్లి వద్ద ఉన్న భారీ శివుడి విగ్రహం వద్ద వందలాదిమంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపోత్సవంలో పాల్గొన్నారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.





## ప్రమాదంలో మృతి చెందిన కూలీలకు 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వండి

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య.

ప్రజాభూమి, పుట్లూరు

ప్రమాదంలో మృతి చెందిన రైతు కూలీలకు 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, ప్రతి కుటుంబానికి 5 ఎకరాల సాగు భూమి అలాగే చదువుకున్న వారి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ,మండల కార్యదర్శిపెద్దయ్యమాట్లాడుతూ!పుట్లూరు మండలం లోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు పనికి పోయితిరిగి వస్తున్న సమయంలో గార్లదిన్నె మండలంలోని తలగాసులపల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి8 మంది మృతి చెందడం జరిగిందని మృతి చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, అలాగే ఐదు ఎకరాల సాగు భూమి, మృతుల కుటుంబాలలో చదువుకున్న ఒక్కొక్క వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు జీవనోపాధి



కోసం పుట్లూరు మండలంలోని గ్రామాల నుంచి వ్యవసాయ కూలీలు ఇతర గ్రామాలకు కరివేపాకు, ఛీని, అరటికాయలు కోయడానికి వెళుతూ పలుమార్లు పదుల సంఖ్యలో ప్రమాదాలలో గాయపడి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అరకటవేముల గ్రామ కూలీలు సినీ కాయలు కోయడానికి పోయి తిరిగి వస్తున్న సమయంలో రావి వెంకటాంపల్లి వద్ద 1997 సంవత్సరములో లారీ ప్రమాదంలో 11 మంది కూలీలుమృతి చెందడం జరిగింది. అదే సంవత్సరంలో తక్కల్లపల్లి గ్రామస్తులు పనికి పోయి తిరిగి వస్తున్న సమయంలో లో తాడిపత్రి రైల్వే గేట్ వద్ద 1997 సంవత్సరంలో లారీ ప్రమాదంలో 13 మంది మృతి చెందడం జరిగినది. మరొకసారి అరకటి వేముల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కరివేపాకు కొయ్యడానికి వెళ్లి శింగనమల మండలంలోని మరువ కొమ్మ వద్ద ఆటో ప్రమాదంలో 2011 సంలో"13 మంది మృతి చెందడం జరిగినది. అదే ప్రభుత్వం ఉన్న ఊరిలోనే ఉపాధి హామీ కింద వ్యవసాయ కూలీలకు పని కల్పించి ఉండి ఉంటే ఇలా కూలీలు మృతి చెందేవారు కాదు. కావున ఉపాధి హామీ పథకం నిధులను దారి మళ్లించకుండా (గోకులం చెట్లు, సిసి రోడ్లు, ప్రభుత్వ ఇంటి నిర్మాణం) ఆ నిధులు వాడకుండా వ్యవసాయ కూలీల పనులకే కేటాయించాలి. పని దినాలు అయిపోయిన కూలీలకు పని దినాలు పెంచి అడిగిన ప్రతి వ్యవసాయ కూలికి ప్రభుత్వం పని కల్పించాలి అలాగే రోజు వేతనం 600/- రూ"ఇచ్చి కూలీలు వలసలు పోకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడ మైనది. ఈ కార్యక్రమంలో ఏపీవ్యవసాయ కార్మిక సంఘం. నియోజవర్గ అధ్యక్షులు. పెద్దిరాజు, పెద్దన్న, ఓబుళ పతి, నాగేంద్ర, బలరాముడు, సురేంద్ర, రామంజి, రామాం జనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు పరిధి దాటి వైద్యం చేయరాదు
### డిఐఓ డాక్టర్ నాగేంద్ర నాయక్

ప్రజాభూమి, ముదిగుబ్బ



ఆర్ఎంపీలు ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా కూడా వారి పరిధిదాటి వైద్యం చేయరాదని అలా చేసినట్లయితే వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం శిక్షర్హులవుతారని డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రనాయక్ పేర్కొన్నారు. సోమవారం డిఐఓ తోపాటు ఎంఈఎంఓ డా.బాబా ఫక్రుద్దీన్, ముదిగుబ్బ పిహెచ్సి వైద్యాధికారి డా.శ్వేత సోమవారం పీహెచ్సీలో విలేకరులతో మాట్లాడారు. ముదిగుబ్బలో ఒక ఆర్.ఎం.పి తన పరిధి దాటి వైద్యం చేయడం వల్ల ఆరోగ్యం పూర్తిస్థాయిలో క్షీణించిందని దొరిగెళ్ళు ప్రాంతానికి చెందిన రమణ అను వ్యక్తి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై డిఎంహెచ్వో ఆదేశాల మేరకు విచారణకు తాము రావడం జరిగిందని తెలిపారు. బాధితుడికి చికిత్స అందించిన ఆర్.ఎం.పి ఇందుకూరు భాష విచారణ అనంతరం అధికారులు ఆర్ఎంపి పరిధి గూర్చి అతనికి అవగాహన కల్పించారు. జరిగిన సంఘటన గూర్చి చికిత్స విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందివ్వనున్నట్లు తెలిపారు. ముదిగుబ్బలో 20 మందికి పైగా ఆర్ఎంపీలు ఉన్నట్లు గుర్తించామని వీరందరూ పరిధికి మించి వైద్యం అందిస్తున్నట్లు తమదృష్టికి వచ్చిందని వీరివల్ల చికిత్స వికటించి ఎవరైనా ఫిర్యాదు చేస్తేమాత్రం వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా అనుమతులు లేని ల్యాబ్ ల పై త్వరలో దాడులు నిర్వహించి సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ల్యాబ్ నిర్వాహకులు అధిక మొత్తలు వసూలు చేసిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మాలధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజాభూమి, అనంతపురము

అయ్యప్ప, శివ, భవాని స్వాముల మాలధారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. సోమవారం నగరంలోని మొదటి రోడ్డునందున్న శివాలయంలో భక్తి, శ్రద్ధలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్యాత్మిక సేవలో గడిపారు. ఈ సందర్భంగా నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోందడ రామాలయంలో అయ్యప్ప, శివ, భవానీ మాలదారులకు సొంత ఖర్చులతో అన్నదానం చేశారు. మాలధారులకు ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించారు. స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ నిర్వాహకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఆలయంలో అయ్యప్ప, కాశి విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ, పవిత్ర కార్తీక సోమవారం రోజున మాల దారులకు అన్నదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆధ్యా త్మికత అన్నది ఉండాలని, అది మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందని ఎంఎల్ఏ అభిప్రాయపడ్డారు.

## బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే అనుమతులు రద్దు
### -మద్యం దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎక్సైజ్ సీఐ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మద్యం దుకాణాల నిర్వహణకు అనుమతులు పొందిన యజమానులు ఎవరైనా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే అనుమతులను రద్దు చేస్తామని ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య స్పష్టం చేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.నాగమద్దయ్య ఆదేశాల మేరకు సోమవారం హిందూపురం పట్టణంలోని పలు మద్యం దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో ఉన్న మద్యం స్టాకు వివరాలు, రిజిస్టర్ల నిర్వహణపై పరిశీలన చేశారు. మద్యం దుకాణ లైసెన్స్ దారులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేసినా, అధిక ధరలకు మద్యం విక్రయించినా కేసులు నమోదు చేసి,లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. చేయుటజరుగుతుందని తెలుపడమైనది.

**నలుగురు మద్యం విక్రేతల అరెస్ట్**

హిందూపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత రెండు రోజులుగా ఆకస్మిక దాడులు నిర్వహించి నలుగురు మద్యం విక్రేతలను అరెస్టు చేసినట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. పరిగి, లేపాక్షి, హిందూపురం మండలాల్లో విక్రయాలు సాగిస్తున్న కురుబ నారాయణప్ప,మూర్తి, అశోక్, సీనప్ప లను అరెస్టు చేసి ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరచుకొని,అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అలాగే వారి నుండి 176 కర్ణాటక రాష్ట్ర మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహా, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## అహుడా చైర్మన్ టీసీ. వరుణ్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు



ప్రజాభూమి, అనంతపురము

జనసేన నేత టీసీ.వరుణ్ పదేళ్ల పాటు పడ్డ కష్ట ఫలితానికి అహుడా చైర్మన్ పదవి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కొనియాడారు. ఆయన కచ్చితంగా ఈ పదవికి వన్నె తెస్తారని అభిలషించారు. సోమవారం స్థానిక అహుడా కార్యాలయంలో నిర్వహించిన టీసీ.వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అహుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీసీ. వరుణ్ ను చైర్మన్ ఛాంబర్ లో కలిసి శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అహుడాపై ఉన్న అపనమ్మకాన్ని తొలగించి.. స్థలం కొనే సామాన్యులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి విలేకరులతో మాట్లాడుతూ, టీసీ వరుణ్ పదేళ్ల పాటు పడిన కష్టానికి ప్రతిఫలంగా అహుడా పదవి వచ్చిందన్నారు. ఆయన ఈ పదవికి అన్ని విధాలా న్యాయం చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మారెంపల్లి పాఠశాలలో కార్తీక వనమహోత్సవాలు
### గ్రామస్తులకు, విద్యార్థులకు వనభోజనాలు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు శ్రీరాములు



ప్రజాభూమి, ముదిగుబ్బ

మారెంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రీరాములు ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామంలో ప్రతిఏటా కార్తీకమాసం ముగింపు సందర్భంగా వనమ హోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వనభోజనాలు ఏర్పాటు చేస్తున్న ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు శ్రీరాములు ఈసంవత్సరం కూడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న ఉసిరిచెట్లకు పూజలు చేసారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు వనభోజనాలు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో రాయదుర్గం ఎంఈవో నాగమణి, గుమ్మగట్ట ఎంఈవో రామచంద్ర, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కుళ్ళాయప్ప, నరసింహులు, నాగమంజుల, రామాంజనేయులు , చిత్రయ్య, మురళి, ప్రవీణ్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టాయిలెట్ ని ఉపయోగించండి ఎంపీడీవో అలివేలమ్మ.

పొట్లూరు మండల కేంద్రంలోని సచివాలయం వద్ద సోమవారం వరల్డ్ టాయిలెట్ డే లో భాగంగా పుట్లూరు లోని సచివాలయం వద్ద ఉన్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను ఎంపీడీవో పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా టాయిలెట్స్ ను వాడుకోవాలి.వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి . బహిర్భూమికి బయటికి ఎవరు పోరాదు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఎంపిడిఓ అలివేలమ్మ మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677

ప్రజాభూమి

# ఆత్మీయ సమావేశ దృశ్యాలు




























ఆత్మీయ సమావేశ దృశ్యాలు

ప్రజాభూమి

# ఆత్మీయ సమావేశ దృశ్యాలు





























ఆత్మీయ సమావేశ దృశ్యాలు

ప్రజాభూమి

# ఆత్మీయ సమావేశ దృశ్యాలు






































ఆత్మీయ సమావేశ దృశ్యాలు

ప్రజాభూమి

# ఆత్మీయ సమావేశ దృశ్యాలు
































ఆత్మీయ సమావేశ దృశ్యాలు

ప్రజాభూమి

# ఆత్మీయ సమావేశ దృశ్యాలు
































ఆత్మీయ సమావేశ దృశ్యాలు

ప్రజాభూమి

# ఆత్మీయ సమావేశ దృశ్యాలు




























ఆత్మీయ సమావేశ దృశ్యాలు